నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 19, అక్టోబర్ 2023 | 16 పేజీలు



# ఎన్నికల వేళ సమన్వయంతో పని చేయండి

పోలీసు సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన ఎస్పీ రాహుల్ హెగ్డే



16లో...



# యూత్ ఓట్లపై ఫోకస్

- యువత ఓట్లతోనే అభ్యర్థుల భవితవ్యం
- ప్రశ్నాపత్రాల లీకేజీ, పరీక్షల వాయిదాతో అసంతృప్తి
- నిరుద్యోగులను ఆకర్షించేలా చర్యలు

ప్రభాతవార్త సూర్యాపేట : ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకున్నప్పుడే సమర్థవంతమైన ప్రభుత్వం ఏర్పడి ప్రజాస్వామ్యం విజయవంతమవుతుంది. ప్రపంచంలో అధ్యక్షతరహా ప్రభుత్వం పార్లమెంటరీ తరహా ప్రభుత్వాలు ఉన్నాయి. అధిక జనాభా కలిగిన దేశాల్లో పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానం అమలు జరుగుతుంది. భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం. పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానం అమలు చేస్తుండడంతో ఓటు ప్రాధాన్యత పెరిగింది. ఓటు విలువ వెలకట్టలేనిది. ఎన్నికలు వచ్చాయంటే పండుగ వాతావరణం నెలకొంటుంది. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుంటారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల భవితవ్యం ఓటర్లపై ఆధారపడి ఉంటుంది. అందుకే అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం సర్వసాధారణం.

వివరాలు 2లో..





## హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీల

# మాయాజాలం



- చెప్పేదొకటి చేసేది మరొకటి
- ఆసుపత్రికి వెళ్లాక రోగులు ఇబ్బందులు
- ఇన్సూరెన్స్ వర్తించదని ఆసుపత్రి వైద్యులు తిరస్కరణ
- కరువైన అధికారుల పర్యవేక్షణ

నల్లగొండ, ప్రభాతవార్త : హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీల మోసాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఆయా ప్రాంతాల్లో ఎక్కువగా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలు ఆఫీసులు ఏర్పాటు చేసుకొని ఏజెంట్లతో హెల్త్ ఇన్సూరెన్స్‌లు చేస్తూ ఉంటారు. కొన్ని ఇన్సూరెన్స్ కంపెనీలు మంచిగా సర్వీస్ ఇస్తున్నప్పటికీ మరికొన్ని ఇన్సూరెన్స్ కంపెనీలు సక్రమంగా సర్వీసు ఇవ్వడం లేదు. కొన్ని కంపెనీలు ఇన్సూరెన్స్ చేసుకునేటప్పుడు ఏజెంట్లు వచ్చి మీకు మీ పిల్లలు మీ ఫ్యామిలీకి అందరికీ ఇన్సూరెన్స్ చేస్తే మీకు ఎప్పుడైనా జబ్బు పడి హాస్పిటల్‌కు వెళ్తే మీకు హాస్పిటల్లో ఏ ఖర్చు లేకుండా మీకు సంవత్సరం పాటు వైద్యం అందుతుందని అనేక మాటలు చెప్పి ఆరోగ్య భీమా చేయించుకుంటున్నారు. అలా చెప్పాక అనేక మంది హెల్త్ ఇన్సూరెన్స్‌లు చేసుకుంటున్నారు.

2లో...

# పత్తి కొనుగోలుకు తగిన ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : వానాకాలం సీజన్లో రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు కలెక్టరేట్లోని ఉదయాదిత్య భవన్‌లో పత్తి,ధాన్యం కొనుగోళ్లపై వ్యవసాయశాఖ, మార్కెటింగ్, పౌర సరఫరాలు, పోలీసు, రవాణా, మొదలగు శాఖల అధికారులతో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, 8శాతం తేమఉంటే 7020 రూ.లు., గరిష్టంగా 12 శాతం వరకు తేమ శాతం అనుసరించి నిబంధనల మేరకు కొనుగోలు చేయడానికి రేట్లు పేర్కొన్నారని ఆయన తెలిపారు.

2లో...

# యూత్ ఓట్లపై ఫోకస్

మొదటి పేజీ తరువాయి

ఒకటికి నాలుగుసార్లు ఓటర్ల ఇండ్ల చుట్టు తిరుగుతూ ఓటు వేసి గెలిపించాలని కోరుతుంటారు. ఈ క్రమంలోనే ప్రతి 5 సంవత్సరాలకొకసారి ఎన్నికలు నిర్వహిస్తారు. రాష్ట్రంలో నవంబర్ 30న శాసనసభ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈసారి ఎన్నికల్లో యువత ఓట్లు ప్రధాన భూమిక వహించనున్నాయి. యూత్ ఓట్లు పెరగడంతో అభ్యర్థుల భవితవ్యం వారిపైనే ఆధారపడిందని అనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో యువత అధికారపార్టీ బిఆర్ఎస్ మీద కొంతమేరకు గుర్రుగా ఉంది. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని సిఎం కెసిఆర్ ప్రకటించి అమలు చేయలేదు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు కూడా సకాలంలో జారీ చేయలేదని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యువజనసంఘాలు, రాజకీయపక్షాలు ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ఎన్నోసార్లు ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టిఎస్‌పిఎస్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్ 2 పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకవ్వడం పరీక్షలు వాయిదా పడడం వ్యవహారం కోర్టు దాకా వెళ్లిన సంగతి తెలిసిందే. ఉపాధ్యాయ నియామకపరీక్ష నవంబర్ 20 నుంచి 30 వరకు జరగాల్సివుండగా వాయిదా పడింది. టిఆర్‌టి నోటిఫికేషన్‌లో కేవలం 5089 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయడం గడిచిన ఐదు సంవత్సరాలలో యువత విద్య, ఉద్యోగాల పరంగా కొంత నష్టపోవడం తదితరసమస్యలు అధికార పార్టీ అభ్యర్థులపై ప్రభావం చూపనున్నాయి. అనుకోని విధంగా యువత ఓట్లు పెరగడంతో వాళ్లను తమవైపు తిప్పుకునేందుకు అన్ని రాజకీయపక్షాల అభ్యర్థులు నానా పాట్లు పడుతున్నారు. కాని యువత ఏమి చేయనుందో వేచిచూడాల్సిందే. ఈసారి ఎలక్షన్ కమిషన్ కూడా ఓటర్ల నమోదు విషయంలో విస్తృతప్రచారం చేపట్టింది. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికారులను అప్రమత్తం చేసి 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ఓటర్ల సంఖ్య పెరిగింది. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ గ్రామాల్లో, పట్టణాల్లో యూత్‌ను తమవైపు తిప్పుకునేందుకు ఇన్‌చార్జిలను నియమించింది. సదరు ఇన్‌చార్జిలు వారితో నిత్యం మాట్లాడడం చర్చలు చేయడం కొనసాగుతుంది. యువతను అనుకూలంగా మలుచుకోకపోతే జరిగే నష్టాన్ని గుర్తించిన బిఆర్ఎస్ ముందస్తుగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి క్షేత్రస్థాయిలో ముందుకు సాగుతుంది. అదే విధంగా కాంగ్రెస్, బిజెపి తదితర పార్టీలు కూడా తాము అధికారంలోకి రాగానే పెద్దఎత్తున ఉద్యోగాలు భర్తీ చేస్తామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వారిని ఆకర్షించేలా చర్యలు తీసుకుంటున్నాయి. అభ్యర్థుల గెలుపోటములు యూత్ ఓట్లపై ఆధారపడడంతో రాజకీయ పక్షాలన్ని వారిపైనే ప్రత్యేక దృష్టి సారించాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. 18 నుంచి 39 సంవత్సరాలు వయస్సు కలిగిన ఓటర్లు పెద్ద సంఖ్యలో ఉన్నారు. నల్లగొండ నియోజకవర్గంలో 18 నుంచి 39 సంవత్సరాల వయస్సు కలిగిన ఓటర్లు 1,22,816 మంది ఉన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో 1,26,315 మంది, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 1,21,317, మిర్యాలగూడ నియోజకవర్గంలో 1,18,243, దేవరకొండ నియోజకవర్గంలో 1,31,720 మంది, మునుగోడు నియోజకవర్గంలో 1,31,105 మంది, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 1,17,042 మంది, కోదాడ నియోజకవర్గంలో 1,27,021 మంది, సూర్యాపేట నియోజకవర్గంలో 1,20,416 మంది, తుంగతుర్తి నియోజకవర్గంలో 1,24,669 మంది, భువనగిరి నియోజకవర్గంలో 1,09,619 మంది, ఆలేరు నియోజకవర్గంలో 1,15,278 మంది 18 నుంచి 39 సంవత్సరాల వయస్సు కలిగిన ఓటర్లు ఉన్నారు. వీరు ఓట్లన్ని జరగబోయే ఎన్నికల్లో కీలకం కానున్నాయి. ఇదిలా ఉండగా వేల రూపాయలు వెచ్చించి నిరుద్యోగులు కోచింగ్‌లు తీసుకున్నారు. ప్రశ్నాపత్రాలు లీకవ్వడం పరీక్షలు వాయిదా పడడంతో తిరిగి ఇంటి ముఖం పట్టారు. దీంతో తాము ఎంతో నష్టపోయామని నిరుద్యోగులు వాపోతున్నారు. నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేసేవారికూడా సెలవులు పెట్టుకొని కోచింగ్‌లకు వెళ్లారు. నెలలతరబడి కోచింగ్‌లు తీసుకున్నారు. ఒక్కసారిగా ప్రశ్నాపత్రాలు లీకవ్వడం పరీక్షలు వాయిదా పడడం వారిని తీవ్ర మనస్తాపానికి గురి చేసింది. దీంతో నష్టపోయామనే ఆవేదన వారిని వెంటాడుతుంది. ఎన్నికల ప్రక్రియ కొత్త ప్రభుత్వం ఏర్పడి తిరిగి పోటీ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు భర్తీ చేసే సరికి సమయం పట్టనుంది. ఈ క్రమంలో తీసుకున్న కోచింగ్‌తో ప్రయోజనం లేకుండా పోతుందని నిరుద్యోగులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ జరగబోయే ఎన్నికల్లో యూత్ ఓట్లు పార్టీల అభ్యర్థులపై ప్రభావం చూపి వారి భవితవ్యాన్ని నిర్ణయించనున్నాయి.

# పత్తి కొనుగోలుకు తగిన ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజీ తరువాయి



పత్తి కొనుగోలుకై పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంటను బయోమెట్రిక్ విధానం ద్వారా సేకరించనున్నట్లు తెలిపారు. రైతుల ఆధార్ ధ్రువీకరణ సంబంధిత రైతుల వివరాలు ధృవీకరించి వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తారన్నారు. ఈవిధానంపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు సమగ్ర పంటల సర్వే నిర్వహించి పంటల సాగు వివరాలు ఆన్లైన్లో నమోదు చేసినందున ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన 140 క్లస్టర్ లలో వ్యవసాయ శాఖ అధికారులు పత్తి తేమ శాతం నమోదు చేయనున్నట్లు తెలిపారు తేమ శాతం తక్కువ వుంటే ఆర బెట్టి తీసుకు రావాలని అన్నారు. సిసిఐ సూచనల మేరకు అధికారులు బయోమెట్రిక్ విధానం అమలు చేయడానికి మార్కెటింగ్ శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అగ్నిమాపక అధికారులు జిన్నింగ్ మిల్లులను తనిఖీచేసి అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు నాణ్యత ప్రమాణాలతో కూడిన సర్టిఫికెట్ను ధృవీకరించాలని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు నీరు నిల్వ ఉండే ప్రాంతాలు, వరదలు వచ్చే ప్రాంతాలలో ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలుకు కేంద్రాల వారిగా సమన్వయం చేసుకొని క్లస్టర్ల వారిగా ధాన్యాన్ని తరలించేలా ఏఈవోలు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర గ్రేడ్-ఎ 2203 రూ.లు., కామన్ గ్రేడ్ 2183 రూ.లు. చెల్లిస్తున్నందున రైతుల బయోమెట్రిక్, ఓటీపీ ద్వారా సంబంధిత రైతు ఆధార్ నెంబరు అనుసంధానం మేరకు ఆ ఖాతాలో మాత్రమే డబ్బులు జమ చేయాలని తెలిపారు. మద్దతు ధరకు సంబంధించి బ్యానర్లను కొనుగోలు కేంద్రాలలో ప్రదర్శించాలన్నారు. పోలీసు శాఖ ద్వారా ధాన్యము పత్తి కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రవాణాశాఖ అధికారులు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ధాన్యము, పత్తిని లోడింగ్, అన్లోడింగ్ కు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వరి ధాన్యం గాని, పత్తి పంటను గాని కొనుగోలుకు తీసుకువచ్చేటప్పుడు తేమ లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ, మార్కెటింగ్ ఇతర అనుబంధ శాఖల అధికారులు యాసంగి పంటల కొరకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. అందులో భాగంగా విత్తనాలు ఎన్ని అవసరం పడతాయో ముందే ఎస్టిమేట్లో సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా ఆయా పంటలకు ఎరువులు, రసాయనాలు కూడా సరిపడా ఉండేలా తగిన ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వరరావు, డిఎస్పి శ్రీధర్ రెడ్డి, ఆర్టీవో, మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీకాంత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రావణ్ ,జిన్నింగ్ మిల్లుల ప్రతినిధి, పాల్గొన్నారు.

# హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీల మాయాజాలం

అలా చేసిన తర్వాత ఎప్పుడైనా వైద్యానికి హాస్పిటల్‌కు వెళితే హెల్త్ ఇన్సూరెన్స్ దారులు వైద్యం చేయించుకుంటే వైద్యంచేసి డిశ్చార్జ్ అయ్యే టప్పుడు వైద్యులు మీకు ఇన్సూరెన్స్ రాలేదు మీరు డబ్బులు కట్టి డిశ్చార్జ్ కావాలని చెపుతున్నారు. ఇన్సూరెన్స్ కంపెనీదారుల నుండి సమాధానాలు సక్రమంగా రావడం లేదని ఇన్సూరెన్స్‌దారులు పేర్కొంటున్నారు. మళ్లీ వాళ్లు ఏజెంట్ దగ్గరికి వెళ్లి విచారించగా మీకు ఇవి వర్తించవు మీరు ఆరోజు వద్దన్నారు అని చెప్పి మీకు ఇది క్లైమ్ రాదు అని చెప్పి తప్పించుకు తిరుగుతున్నారు. మధ్యతరగతి కుటుంబాల కోసం చేయూతను ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నది, ఎట్టి పరిస్థితుల్లో కూడా ఇన్సూరెన్స్ అనేది ఆరోగ్య భీమాకు అని చెప్పడం మాటల్లో ఉందిగాని చేతల్లో లేదని హెల్త్ ఇన్సూరెన్స్ చేసిన కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇన్సూరెన్స్ చేసుకుంటే రాయితీ ఉంటుంది అని చెప్పడం మూలంగా ఒక సెంటిమెంట్ పెట్టడంతో అనేక సంస్థలు చాలా ఏర్పడుతున్నాయి. వీటిని అరికట్టడానికి వారి యొక్క కుటుంబ సభ్యులకు ఆరోగ్యం మంచిగా లేనప్పుడు ప్రైవేట్ దవాఖానాలో చూపించుకోవడం కూడా ప్రజలకు నమ్మకం లేకుండా పోతుంది. మొదట గవర్నమెంట్ యొక్క దవాఖానాల్లో వైద్యాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని ఈ మోసం చేస్తున్నటువంటి ఇన్సూరెన్స్ కంపెనీలను నిబంధనల ప్రకారం నడుచుకోవాలని కోరుకుంటున్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలు కొన్ని ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని అమాయక ప్రజలను మోసం చేస్తూ ఇన్సూరెన్స్ చేయించుకొని అవసరానికి ఆ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు సక్రమంగా పనిచేయక ఆసుపత్రుల్లో మళ్లీ డబ్బులు కట్టి ఇంటికి వస్తున్నారు. ఇలా అనేక మంది ఎంతో మోసపోతున్నామని బాధితులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మోసాలు చేస్తున్న హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని హెల్త్ ఇన్సూరెన్స్ బాధితులు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ గెలుపునకు శ్రేణులు పనిచేయాలి : జడ్పీటిసి



కట్టంగూర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి, నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య గెలుపునకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐక్యంగా కలిసి పనిచేయాలని జడ్పీటిసి తరాల బలరామ్, మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు పిలుపునిచ్చారు. ఈమేరకు వారు మండలంలోని ఈదులూరు, పందెనపల్లితోపాటు పలు గ్రామాల్లో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశాలను నిర్వహించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిరుమర్తి గెలుపునకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశాల్లో కట్టంగూర్ పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ గుండగోని రాములు, ఎంపిటిసిలు తవిడబోయిన భవాని, బీరెల్లి రాజ్యలక్ష్మిప్రసాద్, ఇప్పలపల్లి శ్రీను, బిఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు గాజుల బుచ్చమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ కట్ట జానకి రెడ్డి, మంగదుడ్ల వెంకన్న, దాసరి రాములు, దాసరి కృష్ణ, జాల సైదులు, నరేష్, గాజుల శ్రీను, చింత నాగార్జున, నకరికంటి నాగరాజు, బీసం రవి, కడమంచి శేఖర్, కల్లెం రాములు, నిమ్మనగోటి అంజయ్య, నిమ్మనగోటి పెద్ద వెంకన్న, మారబోయిన కృష్ణ, మంగలి అంజయ్య, పులిగిల్ల వెంకన్న, మేకల శివ కుమార్, పులకరం కొండల్, పోతరాజు నాగేష్ గోగు బాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కట్టంగూర్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి ప్రచారం ప్రారంభం

కట్టంగూర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

కట్టంగూర్ మండలకేంద్రంలో గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ఈమేరకు మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎమ్మెల్యే చిరుమర్తి గురువారం ఉదయం పదిగంటలకు కట్టంగూర్ మండలకేంద్రంలోని మండల తహశీల్దార్ కార్యాలయం నుంచి అండర్‌పాసింగ్ వరకు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన, మహిళా విభాగం నాయకులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వివాహిత మహిళ అదృశ్యం

కేసు నమోదు

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 18 ప్రభాతవార్త : ఇద్దరు పిల్లలతో సహ వివాహిత అదృశ్యమైన సంఘటన హుజూర్‌నగర్ పట్టణంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ ఐజాంగీర్ తెలిపిన వివరాల ప్రకారం పట్ట ణానికి చెందిన గుంజ నాగరాజు సుమారు 11 సంవత్సరాల క్రితం మనీషా అను ఆమెను ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. సోమవారం ఉదయం నాగరాజు పనికి వెళ్లగా మధ్యాహ్నం సమయంలో మనీషా తన పిల్లలను తీసుకొని కోమరబండలో తన అక్క ఇంటికి వెళుతున్నానని చెప్పి ఇంటినుండి వెళ్లిపోయిందని, తిరిగి ఇంటికి రాకపోవడంతో భర్త నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

# పాత,కొత్త తేడా లేకుండా సమన్వయంతో పనిచేయాలి

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం; మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

*రామన్నపేట, అక్టోబరు18 ప్రభాతవార్త*

పాత, కొత్త అనే తేడా లేకుండా ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని, ఈ సారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని నకిరెకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆద్వర్యంలో పలు పార్టీలకు చెందిన సుమారు 300మంది కార్యకర్తలు, నాయకులు వేముల వీరేశం సమక్షంలో పార్టీలో చేరారు. వారికి వీరేశం పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జె.పిగార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మెళనంలో ఆయన మాట్లాడారు. పార్టీకోసం పనిచేసే ప్రతీ కార్యకర్త ఆత్మగౌరవాన్ని కాపాడటంతో పాటు వారిని కంటికి రెప్పలా చూసుకుంటానని, ఏ ఆపద ఎదరైనా కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. గత ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిపిస్తే కార్యకర్తలను వదిలేసి వెళ్ళిన నాయకునికి తగిన బుద్ధి చెప్పాలని, ప్రస్తుత ఎమ్మెల్యే అనుచరుల మూలంగా కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదర్కొన్నారని వాట న్నింటికీ చరమగీతం తెలపడానికి కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేసి



కాంగ్రేస్ పార్టీని గెలిపించాలని, కాంగ్రేస్ పార్టీ ప్రకటించిన 6గ్యారెంటీల పథకాలను బిఆరెస్ పార్టీ కాపీకొట్టిందని, వాటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసు కెళ్ళి వారికి సవివరంగా వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అద్యక్షులు మంచిరాజ్ శరత్‌చందర్, సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, గోదాసు శిరీషపృధ్వీరాజ్, వనం చంద్రశేఖర్, మిర్యాల మల్లేశం, ఎం.డి జమీరుద్దీన్, ఎం.పి.టీ.సి ఎం.డి రేహాన్, మాజీ సర్పంచి ఆకవరపు మదుబాబు, సాల్వేరు లింగం, వనం నరసింహ, గోదాసు సుగ్రీవులు, రామిని అంజయ్య, ఎం.డి జాని, చంద్రగిరి నరసింహ, వనం భిక్షం, జెల్లా వెంకటేశం పాల్గొన్నారు.

# కుందూరు జైవీర్‌రెడ్డి గెలుపు కోసం శ్రీవారిని దర్శించుకున్న ఓబీసీ నాయకులు

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 18:*



నాగార్జునసాగర్ నియోకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్ది కుందూరు జైవీర్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో గెలవాలని హాలియా పట్టణానికి చెందిన ఓబీసీ నాయకులు కుక్కడాల అంజనేయులు మంగళవారం తిరుపతి నుంచి తిరుమలకు పాదయాత్రగా చేరుకొని మోకాళ్ల పర్వతం వద్ద మోకాళ్లపై నడిచి స్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కుందూరు జైవీర్‌రెడ్డి అధిక మెజారిటీతో గెలుపొంది ప్రజల మన్ననలు పొందాలని శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నామని తెలిపారు. అయన వెంట కాంగ్రెస్ నాయకులు నామని సుధాకర్, రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

# భవాని యూత్ ఆద్వర్యంలో అన్నదానం

*చౌటుప్పల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని భవానినగర్‌లోని భవాని యూత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయుడు గుత్తా అమిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డిలు పాల్గొని ప్రారంభించారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆద్యాత్మికత సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్న యూత్ నిర్వాహకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, భవాని యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు ఓరగంటి రాజేందర్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, తాడూరి శిరీష పరమేష్, యూత్ కన్వీనర్ బొబ్బిళ్ల సుభాష్, అధ్యక్షులు వరగంటి మహేందర్‌గౌడ్, నాయకులు మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, వీచం చంద్రారెడ్డి, కాసుల వెంకటేశం, చింతకింది శ్రీనివాస్‌గౌడ్, బొబ్బిళ్ల యశోద,



వరంగంటి సంధ్య, పల్లె వనజాత, పెద్దగోని అరుణ, కాసాని ఐలమ్మ, నేపతి జయ, వరగంటి సునిత, వరగంటి మమత, గోశిక సుమతి, స్నేహ, లక్కీ, జెస్సీ, హాని, ఆశ్రిత తదితరులున్నారు.

# దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న వైఎస్సార్ టిపి ఇన్‌చార్జి కొర్ర కళ్యాణ్ నాయక్

*దేవరకొండ (రూరల్) 18 ప్రభాతవార్త*



నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గ వైఎస్సార్ టిపి తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు బుధవారం నాడు దేవరకొండ ఇన్‌చార్జి కొర్ర కళ్యాణ్ నాయక్ లోటస్ పాండ్‌లోని పార్టీ కార్యాలయంలో పార్టీ అధికార ప్రతినిధి పిట్టల రామ్‌రెడ్డికి దరఖాస్తు అందజేశారు. వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు దేవరకొండ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్ టిపి షర్మిల ఆధ్వర్యంలో ఖచ్చితంగా విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అన్నారు. దేవరకొండ ప్రజల ఆశీర్వాదంతో ఖచ్చితంగా విజయం సాధిస్తానని అన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్


*హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 18:*



దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కొత్తపల్లి భవాని యూత్ అహ్వానం మేరకు బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి మంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా అమ్మవారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి అనంతరం మాట్లాడుతూ దుర్గాదేవి 9 అలంకరణ రూపాలు అని, దసరా హిందువులకు ఒక ముఖ్య మైన పండుగ అని, అశ్వయుజ శుద్ద పాడ్యమి నుండి అశ్వయుజ శుద్ద నవమి వరకు తొమ్మిది రోజులు దేవి నవరాత్రులు పదవ రోజు విజయ దశమి కలిసి దసరా అంటారన్నారు. ఇది ముఖ్యమంగా శక్తి అరాధనకు ప్రాదాన్యత ఇచ్చే పండుగన్నారు. ఈతొమ్మిది రోజుల్లో అమ్మవారిని తొమ్మిది రూపాల్లో పూజిస్తూ ఉంటారని, లోకకళ్యాణం కోసం అమ్మవారు ఒక్కో రోజు ఒక్కో రూపాన్ని ధరిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో షేక్ ముస్తాఫా, గోవిందరెడ్డి, పంగా గోవిందు, సుదర్శన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సురేష్, శివారెడ్డి, కొత్తపల్లి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత పూజల్లో పాల్గొన్న బొక్క జైపాల్‌రెడ్డి

*బీబీనగర్, అక్టోబర్ 18 పభాతవార్త*



బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం మండల రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానంను ఆయన ప్రారంభించారు. కమిటీ సభ్యులు అన్నదాన దాత జైపాల్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. వేడుకల్లో సర్పంచు బొర్ర సంతోష రమేష్, నాయకులు జక్కి నగేష్, సత్యనారాయణ, వంశీగౌడ్, యువజన సంఘాల ప్రతినిధులు, దుర్గామాత ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులున్నారు.

# ఆర్ధిక సహాయం అందజేత

*చౌటుప్పల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త*



రాజీవ్ స్మారక ఫౌండేషన్ ఆద్వర్యంలో పట్టణానికి చెందిన నిరుపేద ఎండి.పర్వీన్ బేగం కుమార్తె వివాహం కోసం సమకూర్చిన రూ.25 వేలను ట్రస్టు చైర్మన్ డా॥రావుల మాదవరెడ్డి సమకూర్చగా, ట్రస్టు కార్యదర్శి ఎండి. ఖయ్యూం, నల్ల నర్సింహాలు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్బాస్‌బేగం, వసీం తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

*కొండమల్లేపల్లి 18 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి మండల పరిధిలోని మేఘ్యానాయక్ తండా, ఆంబోతు తండాలలో ఇంటింటి ప్రచార కార్యక్రమం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్, కొండమల్లేపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముడావత్ మంగ్యానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ వేమన్‌రెడ్డి, వైస్ ఎంపిపి కసార్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు రామవత్ జగన్ నాయక్, ఎంపిటిసి రాణి రాజు నాయక్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పభుత్వం ఏర్పడిన వెంటనే 500 రూపాయలకు గ్యాస్, మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ఇల్లు లేని వారికి ఐదు లక్షల రూపాయలు, వృద్ధులకు 4 వేల రూపాయల పింఛన్, రైతు బంధు కింద ఎకరానికి 15 వేల రూపాయలు, ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ పథకాలను అమలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగ్య నాయక్, సురేష్, ఖదీర్, సేవా నాయక్, రమేష్ నాయక్, కార్తిక్, శివ, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# బొల్లం మల్లన్నను ఆశీర్వదించండి, అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వండి

## కోదాడ ఎన్నికల పరిశీలకులు ఎమ్మెల్సీ రవీందర్‌రావు

*మునగాల, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*

40 రోజులు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిదులు కార్యకర్తలు క్రీయాశీలకంగా పనిచేయాలని కోదాడ అభివృద్ధి ప్రధాత, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్, ఎన్నికల పరిశీలకులు ఎమ్మెల్సీ రవీందర్‌రావులు అన్నారు. బుధవారం మునగాల మండల కేంద్రంలో బూత్ కమిటీ ముఖ్య నాయకులు సమావేశంలో వారు మాట్లాడుతూ ఓటర్‌లను చైతన్య పరిచే బాధ్యత బూత్ లెవల్ కార్యకర్తలదే అన్నారు. పార్టీ మేనిపేస్టో గడపగడపకు ప్రచారం చేయాలన్నారు. బూత్ లెవల్ కార్యకర్తలకు ఓటర్ జాబితాపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు బూత్ లెవల్ కార్యకర్తలు శ్రమించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బొల్లం మల్లన్నను ఆశీర్వదించండి, అభివృద్ధిలో బాగస్వామ్యం అవ్వండి అని రవీందర్‌రావు తెలిపారు. కారు గుర్తుకు ఓటేద్దాం, మన తెలంగాణలో సీఎం కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పాలన కొనసాగిద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోగారు రమేష్, సీనియర్



నాయకులు అజయ్‌కుమార్, నల్లపాటి శ్రీనివాసరావు, ఎలక నరేందర్‌రెడ్డి, కోలా ఉపేందర్, కందిబండ సత్యనారాయణ, రామ్‌రెడ్డి, సీతారాములు, వెంకట్ రెడ్డి, కవిత, అంజయ్య, ఉపేందర్, ఆయా సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అద్యక్షులు టీఆర్ఎస్ పార్టీ నాయకులు అనుబంద సంఘాల అధ్యక్షులు కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# టూరిస్టు రాజకీయ మాటలు నమ్మవద్దు : బొల్లం

*చిలుకూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త ;*

టూరిస్టు రాజకీయ నాయకుల మాటలు నమ్మవద్దు అని కోదాడ అభివృద్ధి ప్రధాత బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్, ఎన్నికల పరిశీలకులు ఎమ్మెల్సీ రవీందర్‌రావులు అన్నారు.బుధవారం మండలకేంద్రంలో జరిగిన బూత్ కమిటీ మండల ముఖ్య నాయకుల సమావేశంలో వారు మామాట్లాడుతూ పార్టీ మేనిపేస్టో గడప గడపకు ప్రచారం చేయాలని ఎన్నికల ప్రక్రియ పూర్తి అయేంత వరకు బూత్ లెవల్ కార్యకర్తలు శ్రమించాలన్నారు. అందుభాటులో ఉండే నాయకునికి అభివృద్ధికి ఓటు వేయ్యాలని ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. కోదాడలో మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలన్నారు.అన్ని వర్గాల అబివృద్దే ధ్యేయంగా పని చేస్తానన్నారు. ప్రస్తుత పధకాలను కొనసాగించడంతో పాటు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ మేనిపేస్టో ఉందని తెలిపారు. మండలపార్టీ అధ్యక్షులు కొండా సైదయ్య అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు



జానీమియా, మండల కార్యదర్శి నలబోలు శ్రీనివాసరెడ్డి, నాయకులు రైతు సమన్వయ సమితి మండల అజ్యక్షులు దొడ్డా సురేష్, మాజీ జెడ్పిటిసి భట్టు శివాజీ, నాయకులు తాళ్లూరి శ్రీను, నాగరాజు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ద్వితీయ శ్రేణీ నాయకులకు బిఆర్ఎస్‌లో గౌరవం లేదు

**-అవమనాలు బరించలేక రాజీనామ**

**-కౌండిన్య గౌడ్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కేఎల్ఎన్ ప్రసాద్**

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ పార్టీలో ద్వితీయ శ్రేణీ నాయకులకు గౌరవం లేదని స్థానిక శాసనసభ్యులు ఒంటెద్దు పోకడతో అనేక అవమానాలు భరించామని గత తొమ్మిది సంవత్సరాలుగా భారత్ రాష్ట్ర సమితి పార్టీ అభివృద్ధికి సొంత ఖర్చులతో అనేక కార్యక్రమాలు నిర్వహించి అవమానాల పాలు కావడంతో టిఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేస్తున్నట్లు భారత్ రాష్ట్ర సమితి కోదాడ నియోజకవర్గ బీసీ నాయకులు కొండిన్య గౌడ్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రసాద్ తెలిపారు. బుధవారం



పట్టణంలోని తన నివాసంలో విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ..విద్యార్థి దశ నుండి తన రాజకీయ ప్రస్థానం మొదలైనప్పటికీ నాటి తెలుగుదేశం పార్టీలో రాష్ట్రస్థాయి బీసీ నాయకుడిగా తన ప్రస్థానంలో సేవలందించి ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాడు పార్టీకి సేవలు అందించినట్లు తెలిపారు. మంత్రి జగదేశ్వర్ రెడ్డి సమక్షంలో అధిష్టానం హామీ మేరకు టిఆర్ఎస్ పార్టీలో చేరిన నాటి నుండి నేటి వరకు పార్టీ ఆదేశాల మేరకు అన్ని కార్యక్రమాలను నిర్వహిస్తూ సొంత ఖర్చులతో పార్టీ అభివృద్ధికి పాటుపడిన పార్టీ గుర్తించకపోవడం భాదాకరమన్నారు. కోదాడ నియోజవర్గంలో బిసి ఎమ్మెల్యేగా ఉండి బీసీ నాయకులకు కనీస గౌరవం లభించకపోవడం దురదృష్టకరమని అన్నారు. గత వారంలో స్థానిక ఎంపీ ఉత్తం కుమార్ రెడ్డి తన నివాసానికి వచ్చి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించినందున రెండు మూడు రోజుల్లో కొందరు ప్రజాంప్రతినిధులు కుల సంఘ నాయకులు, తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని జిల్లా ఇంచార్జ్ తక్కెళ్ళ రవీంద్రరావు జిల్లా అధ్యక్షులు బడుగు లింగయ్య యాదవ్ విధ్యుత్ శాఖ మాత్యులు జగదీశ్వర్ రెడ్డిలకు తన రాజీనామ పత్రాన్ని పంపినట్లు తెలిపారు.

# మాదిగల యుద్ధబేరి సభను విజయవంతం చేయాలి

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*

నవంబర్ 5న హైదరాబాదులో జరిగే మాదిగల యుద్ధబేరి సభను విజయవంతం చేయాలని టి ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతాబాబు మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో యుద్ధభేరి సభకు సంభందించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. జరగనున్న ఎన్నికల అన్ని పార్టీలు మాదిగలకు అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల్లో 25శాతం సీట్లు కేటాయించడంతో పాటు మంత్రివర్గంలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలన్నారు. డప్పు, చెప్పు వృత్తిదారులకు రూ.4వేలు పెన్షన్ మంజూరు చేయాలన్నారు. గడిచిన తొమ్మిది ఏళ్లలో మాదిగలు అన్ని విధాలుగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత బంధు పథకం అన్ని దళిత కుటుంబాలకు వర్తింపజేసి రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులుబచ్చలకూరి నాగరాజు, కోదాడ మండల అధ్యక్షులు పోలంపల్లి, శ్రీను, అనంతగిరి అధ్యక్షులు కొత్తపల్లి, శ్రీను, అనిల్, కోదడ టౌన్ కందుల, శ్రీను చిలుకూరి అధ్యక్షులు కందుకురు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






# మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనం

*నడిగూడెం, అక్టోబర్ 18 ప్రభాతవార్త*

మండలంలో దేవినవరాత్రుల వేడుకలు ఘనంగాభక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన కనకదుర్గ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం అమ్మవారు మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. భక్తులు కనులవిందుగా వేడుకలను తిలకిస్తున్నారు. అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

*నడిగూడెం, అక్టోబర్ 18 ప్రభాతవార్త*



నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థినిలు, లెక్చరర్లు బతుకమ్మ వేడుకల సంబురాలను ఘనంగా నిర్వహించారు. బాలికలు, మహిళా ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి తెలంగాణ సంస్కృుతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలను జరుపు కున్నారు. తెలంగాణలో బతుకమ్మ వేడుకల ప్రాధాన్యతను తెలియ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ అన్నారు. సాంస్కృుతి సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు పాల్గొన్నారు.

# మహేంద్ర సీడ్స్ వారి ఆధ్వర్యంలో ఎంపీఆర్606 రైతు అవగాహన సదస్సు

*మునగాల, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని విజయరాఘవాపురం అనే గ్రామంలో స్థానిక రైతు జుట్టుకొండ రామారావు వ్యవసాయ క్షేత్రాన్ని మహేంద్ర సీడ్స్ వారి ఆధ్వర్యంలో ఇతర రైతులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహీంద్రా సీడ్స్ ఆర్,డీ సెంటర్ గురించి, రాబోయే సరికొత్త వరి వంగడాల గురించి వివరించి, అదేవిధంగా సన్నరకం వరి ఐన ఎంపీఆర్606 అనే రకము గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి మహీంద్రా సీడ్స్ సేల్స్ ఆఫీసర్ సురేందర్, మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ బాలరాజు, పవన్‌తో పాటు స్థానిక మహీంద్రా సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ కనకదుర్గ ట్రేడర్స్ , రైతులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైభవోపేతంగా బతుకమ్మ వేడుకలు

*నడిగూడెం, అక్టోబర్ 18 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో 5వ రోజు బతుకమ్మ వేడుకలను మహిళలు వైభవోపేతంగా జరుపుకున్నారు. అట్ల బతుకమ్మ కావడంతో అట్లు, పుప్పు, పంచదారా నైవేద్యంగా సమర్పించారు. రంగురంగుల పూలతో నిలువెత్తు బతుకమ్మలను పేర్చి ఒకచోట పెట్టి చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ ఘనంగా భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహించారు. మండలంలోని రామాపురం, రత్నవరం, చాకిరాల, శ్రీరంగాపురం, తెల్లబెల్లి, సిరిపురం, వల్లాపురం, నడిగూడెం గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేశారు.

## నకిరెకంటి నర్సింహకు పలువురి నేతల పరామర్శ

కట్టంగూర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త



కట్టంగూరు మండలం ఈదులూరు గ్రామానికి చెందిన పిఏసిఎస్ డైరెక్టర్ నకిరెకంటి ఇందిరమ్మ భర్త, బిఆర్ఎస్ మండల నాయకులు నకిరేకంటి నరసింహ తీవ్ర జ్వరంతో బాధపడుతూ ఇంటిదగ్గర విశ్రాంతి తీసు కుంటుండగా విషయం తెలుసుకున్న జడ్పీటిసి తరాల బలరామ్ పరా మర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జడ్పీటిసి వెంట మండలపార్టీ అద్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు, పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ గుండగోని రాములు, పిఏసిఎస్ డైరెక్టర్ కట్ట జానకిరెడ్డి, మాజీ ఎంపిటిసి మంగదుడ్ల వెంకన్న, పులిగిల్ల ఎంకన్న,మేకల శివ, పులకరం కొండల్, పోతారాజు నగేష్, గోగు బాలసైదులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రాంతాలకు ధీటుగా ఏర్పాటు అభినందనీయం

### మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త



పట్టణ ప్రాంతాలకు ధీటుగా గ్రామీణ ప్రాంతాల్లో దుకాణాల ఏర్పాటు అభినందనీయమని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని కట్టంగూర్కు చెందిన వార్డుసభ్యులు కాపుగంటి గోపి, ఐతగోని శివగౌడ్లు నూతనంగా ఏర్పాటు చేసిన డెనిమ్ జీన్స్ కం షాప్ను ఆయన ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్య క్రమంలో మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్,మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి, మాజీ జడ్పీటిసి, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, చెరుకు యాదగిరి, కాపుగంటి శ్రీను, రెడ్డిపల్లి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్లోకి చేరిన సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సలీమ్

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీర్ల ఐలయ్య చేస్తున్నటువంటి సేవలను చూసి ఆకర్షితులై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరిగాయి. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మాజీ టౌన్ అధ్యక్షులు ఎస్డి.సలీం, ప్రహ్లాద ఆటో యూనియన్ సభ్యులు 35 మందితో పాటు సుమారు 300 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్లోకి చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన సయ్యద్ సలీం మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ వల్లే అని నిర్ణయించుకొని నేను కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు, యాదగిరిగుట్ట ప్రహ్లాద ఆటో డ్రైవర్ యూనియన్ సంఘాల వారు బీఆర్ఎస్ పార్టీని నమ్ముకుని ఇన్ని రోజులు పని చేసిన సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.



# దుర్గామాతకు మాజీ ఎమ్మెల్యే వేముల ప్రత్యేక పూజలు

చిట్యాలరూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త

చిట్యాల మండలం వట్టిమర్తిలో శ్రీదుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మంగళవారం మూడోరోజు అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అమ్మవారిని ఆరోజు రాత్రి దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మండపం వద్ద నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుంటే మానసిక ప్రశాంతత కలగడంతోపాటు, మంచి ఆలోచనలు వస్తాయన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి, మాజీ సింగిల్విండో చైర్మన్ నర్రా మోహన్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం



వెంకటేశం, ఆవుల యాదయ్య, దామనూరి రమేష్, బెల్లి సైదులుయాదవ్, కట్టంగూరి మల్లేష్, నీలకంఠం నరేష్, దామనురి పృధ్వీ, వెంకటేశ్వర్లు, మహిపాల్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ విభాగాలకు అధ్యక్షుల నియామకం

కట్టంగూర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులుశివసేనారెడ్డి కట్టంగూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా బండారు ఆనంద్ను పట్టణ యువజన కా ంగ్రెస్ అధ్యక్షునిగా కాపుగంటి నరేష్ను నియమించారు. ఈమేరకు బుధవారం వారికి మండల కా ంగ్రెస్పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి నియామకపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాల్సి ందిగా పిలుపునిచ్చారరు. ఈసందర్భంగా బండారు ఆనంద్, కాపుగంటి నరేష్లు మాట్లాడుతూ తమ నియమానికి సహకరించిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజా రమేష్కి నకిరేకల్ నియోజవర్గ మరియు కట్టంగూర్ మండల కాంగ్రెస్ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మండల యువజన కాంగ్రెస్



అధ్యక్షునిగా పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికవడంపై మాకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. నవంబర్ 30 తారీఖున జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీ అభ్యర్థి గెలుపునకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

చిట్యాలరూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని ఎనిమిదో వార్డుకు చెందిన పబ్బు నారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న ఆగ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి పారిజాతనర్సింహాగౌడ్ ఆగ్రామంలోని నారాయణ నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి బుధవారం నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. ఐదు వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. అలాగే వెలిమినేడు గ్రామంలోని ఐదో వార్డుకు చెందిన తాటికొండ బాలనర్సమ్మ ఇటీవల మృతి చెందింది. ఆమె ఆగ్రామంలోని మృతురాలి నివాసానికి వెళ్లి బాలనర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, కార్యదర్శి చిరగోని శ్రీశైలం, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మపాపయ్య తదితరులు ఉన్నారు.

## బీ ఫామ్ అందుకున్న చల్మెడ

వేములవాడ, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు బుధవారం బిఆర్ఎస్ పార్టీ అధినేత, సిఎం కెసిఆర్ చేతుల మీదుగా బీ ఫామ్ అందుకున్నారు. తనను అభ్యర్థిగా ఎంపిక చేసి, బీ ఫామ్ ఇచ్చినందుకు సిఎం కెసిఆర్కు ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ, వేములవాడలో గెలిచి తన గెలుపును బహుమతిగా అందిస్తానని చల్మెడ అన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరం శాశ్వత గౌరవ అధ్యక్షునికి సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్తాను రాజాపేట వాసులు సన్మానించారు. హైదరాబాదులో తిరుమల బ్యాంకు రెండవ బ్రాంచ్ను ప్రారంభించి, అనంతరం బ్యాంకింగ్ వ్యవస్థ నిర్వహించి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నంగునూరు చంద్రశేఖర్ను రాజాపేట వారు సత్కరించారు. శాలువా, యాదాద్రి అభిషేక లడ్డు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బెజుగం నాగభూషణం, పెద్ది సంతోష్ కుమార్, నంగునూరు రాజు, బెజుగం శ్రీనివాసులు, నంగునూరు చంద్రశేఖర్, బెజిగం చంద్రశేఖర్, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అలంకారంలో దుర్గామాత

రాజాపేట ప్రభాతవార్త:



మండల కేంద్రంలో రాజాపేట ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాల దుర్గామాత అమ్మవారు బుధవారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా నంగునూరు సోమయ్య ప్రణవి దంపతులు పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా మేదరి మఠం ప్రవీణ్ అమ్మవారి అలంకరణ విశిష్టతను వివరించారు. దాచేపల్లి శ్రీనివాస్ స్వరూప దంపతులు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

# ఎమ్మెల్యే నోముల భగత్‌ను రెండవసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

*గుర్రంపోడ్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్‌ను భారీ మెజార్టీతో రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని జిల్లా ఎంపిపిల ఫోరం అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం గుర్రంపోడ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని వీడి ఎంతమంది వెళ్లిపోయినా పార్టీకిఏమి నష్టం వాటిల్లదని అన్నారు. మంగళవారం గుర్రంపోడ్ మండల జెడ్పిటిసి గాలి సరిత రవికుమార్ గౌడ్ కొంతమంది సర్పంచులతో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం గురించి ప్రస్తావిస్తూ గతంలో నోముల నర్సింహ్మయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా గుర్రంపోడ్ మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగి



నప్పటికి ఏమాత్రం అభివృద్ధి జరగలేదని అనడం శోచనీయమని అన్నారు. ఏది ఏమైనప్పటికి ప్రజలంతా బిఆర్ఎస్ పక్షాన ఉన్నారని త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ 85నుండి 90 సీట్లు సాధించి ముఖ్యమంత్రి కెసిఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వజ్జ రామేశ్వరి ధనుంజయ, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు దోటి చంద్రమౌళి, మాజిఎంపిపి సామల బొజ్జయ్య, మేకల వెంకట్‌రెడ్డి, ధైద శ్రీనివాస్ రెడ్డి, కురుమాల్ రెడ్డి, వేముల యాదయ్య,షేక్ సిరాజ్,తరి వెంకటయ్య, బొంగరాల శ్రీను, షేక్ సయ్యద్ ,షేక్ మహమూద్, రొండి మల్లయ్య, బిఆర్ఎస్ సర్పంచులు చాడ చక్రవర్తి, సల్వాది నగేష్, బద్రి యాదయ్య, బాల మల్లయ్య, చంద్రమౌళి, దీపారాములు, రేవతి నరసింహ, బిఆర్ఎస్ నాయకులు ఐతగోని కృష్ణగౌడ్, కె.అంజయ్య, శ్రీనివాసాచారి, మురళిచారి, గోవర్ధనాచారి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నోములభగత్ అత్యధిక మెజార్టీతో గెలుపు ఖాయం

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి

*నాగార్జునసాగర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*

ప్రజలకు చేసినటువంటి అభివృద్ధి పథకాలే బిఆర్ఎస్ పార్టీ నోముల భగత్ అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని బిఆర్ఎస్‌రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం నాడు నందికొండ మున్సిపాలిటీలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఏప్రభుత్వం చేయని విధంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రజలకు అందించడంలో కెసిఆర్ ప్రభుత్వం ముందుందని అన్నారు. నందికొండ మున్సిపాలిటీలో ప్రజలకు 58,59 జీవో కింద ఇండ్ల పట్టాల క్రమబద్ధీకరణ, రోడ్డు పట్టణ అభివృద్ధి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు కూడా అన్ని వర్గాల ప్రజలకు



అందిస్తుండడంతో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ ఈఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సుమారు రూ.150కోట్లతో మరింత సుందరంగా ముస్తాబు కానుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రావులపాటి లింగయ్య వెంకటయ్య, స్వామి, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంగన్నపాలెం గ్రామంలో బిఆర్ఎస్ నుంచి 20మంది కాంగ్రెస్‌లో చేరిక

*తిప్పర్తి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*



తిప్పర్తి మండలం గంగన్నపాలెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం నల్లగొండలోని ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకూరి రమేష్, తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుదీర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టలో చేరగా హస్తం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పారఅ్ట సీనియర్ నాయకులు పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, నాగేశ్వర్‌రావులు పాల్గొన్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారిలో కె. సైదులు, ఎం.రవీందర్, ఎం.సతీష్, ఎం. నరేందర్, అరుణ్, ఎం. వెంకటేష్, జి.శ్రీను, జి. మనోజ్, ఎం.నాగార్జున్, ఎం.కిరణ్, కె. సతీష్ తదితరులు ఉన్నారు.

# తప్పుడు ప్రకటనలు పోస్టులు చేస్తే కఠిన చర్యలు

*నేరేడుగుమ్మ 18 ప్రభాతవార్త*




2023 తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సోషల్ మీడియా, వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్‌లో పలు సామాజిక మాధ్యమాల ద్వారా వివిధ పార్టీలకు చెందిన వ్యక్తుల గురించి గానీ, పార్టీల గురించి గాని వ్యక్తిగతంగా రెచ్చగొట్టే విధంగా ఒకరిని కించపరిచే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిండి సిఐ సురేష్ హెచ్చరించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందు వల్ల కోడ్ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రూప్ అడ్మిన్లు, ఎస్ఐ రాజు పాల్గొన్నారు.

# దుర్గామాత పూజల్లో జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పాశం రామ్‌రెడ్డి

**తిప్పర్తి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** మండల ప్రజలకు దుర్గామాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండేలా అమ్మవారు ఆశీర్వదించాలని నల్లగొండ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ తిప్పర్తి జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి కోరారు. తిప్పర్తిమండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో బుధవారం దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పాశం రామ్‌రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు ఆయురారోగ్యాలు ఉండేలా చూడాలని పాడిపంటలు సుభిక్షంగా వర్ధిల్లాలని దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశానని తెలిపారు. ఎస్సీ కాలనీలో ప్రతి సంవత్సరం దుర్గామాతకు నెలకొల్పి భక్తిశ్రద్ధలతో నిష్టతో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేస్తున్న నిర్వాహకులకు ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా దుర్గామాత పూజల్లో ఆర్థికంగా చేయూతనందించిన పాశం రామ్‌రెడ్డిని శాలువాతో నిర్వాహకులు కమిటి సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్ మాజీ సర్పంచులు గుండా సత్యనారాయణ, జాకటి మోష, నలపరాజు శ్రీనివాస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి బాబర్, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గుండెబోయిన రామచంద్రు, గుండెబోయిన నాగరాజు, కిన్నెర రఘు చెరుకుపల్లి సురేందర్, ఊదరి నవీన్, గడ్డం ప్రసాద్, స్వాములు వంగూరి రవి, కిన్నెర రవి, తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ వార్త

# మైనార్టీలకు అండగా ఉంటా

## రూ.10వేలు ఆర్థిక సహాయం అందించిన జెడ్పి ఫ్లోర్ లీడర్ పాశం రామ్‌రెడ్డి

*తిప్పర్తి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*



తిప్పర్తి మండల కేంద్రానికి చెందిన ఎండి ఆరిఫ్ ఇటీవల ప్రమాదవశాత్తు జారిపడి చేయి విరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నడంతో వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయం నల్లగొండ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ తిప్పర్తి జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి అందజేశారు. అదేవిధంగా ఆరిఫ్ వెంట బండి మీద ఉన్న నేపాల్ దేశానికి చెందినవ్యక్తికి కూడా మానవతా హృదయంతో రూ.2వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట తిప్పర్తి రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్, తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్, మాజీసర్పంచులు గుండా సత్యనారాయణ, జాకటి మోష, మైనార్టీ సెల్ తిప్పర్తి మండల అధ్యక్షులు ఎండి బాబర్, నలపరాజు శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీమండల ఉపాధ్యక్షులు గుండెబోయిన రామచంద్రు, గుండెబోయిన నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి

## అత్యధిక మెజార్టీతో నోముల గెలుపు

## నందికొండ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూషరాజుల కృష్ణయ్య



**నాగార్జునసాగర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని ఈసారి జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యే నోముల భగత్ అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని నందికొండ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బుషరాజుల కృష్ణయ్య అన్నారు. గురువారం ఆయన నందికొండ మున్సిపల్‌లో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని గతంలో ఎన్నడూ జరగనంత అభివృద్ధి కెసిఆర్ పాలనలో జరుగుతుందని అన్నారు.

# శాఖాంబరి దేవి అవతారంలో దుర్గమ్మ

*పెద్దవూర, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*



మండలంలో పర్వేదుల గ్రామంలో సర్పంచ్ డండా మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాల్గవ రోజు శాఖాంబరీ దేవి అవతారంలో దుర్గమాత అమ్మ వారికి ఆకులు, కూంగాయలు, పండ్లు, ఫలాలతో ఘనమైన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.మహిపాల్‌రెడ్డి, పి.రామ కృష్ణ, బి.అంజి, రామస్వామి, విక్రమ్‌రెడ్డి, శ్రీను, నాగభూషణం, సాయి, నగేష్, మాల వేసుకున్న భక్తులు విక్రంరెడ్డి, కోటేష్, అశోక్, సైదులు, అంజి, శ్రీను, లోకేష్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# వేముల వీరేశం సమక్షంలో భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు

*కేతేపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*

కేతేపల్లి మండలం భీమారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కూరెళ్ళ లింగయ్య, కూరెళ్ళ రామబ్రహ్మం, కూరెళ్ళ నారాయణ, కూరెళ్ళ వెంకట నర్సయ్య, కూరెళ్ళ వీరయ్య, కూరెళ్ళ గోవిందయ్య, కూరెళ్ళ వెంకన్న, అక్కినపల్లి వెంకన్న తదితరులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు.

**కొండకింద గూడెంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్....**

నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం సమక్షంలో గ్రామశాఖ అధ్యక్షులు లగిశెట్టి శేఖర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన మాజీ సర్పంచ్ కళ్ళు సుదర్శన్ రెడ్డి మాజీ పిఏసిఎస్ చైర్మన్ గోలి ధర్మారెడ్డి, దోనాల వేణురెడ్డి, వారు సభ్యులు కోట్ల



కళమ్మ, వారి కుమారుడు కోట్ల సైదులు, 5వ వార్డు సభ్యురాలు బండారు లక్ష్మి వారి కుమారుడు బండారు వేణు భాను, 6వవార్డు సభ్యురాలు మద్ది యాదమ్మ నాగయ్య, 1వ మాజీవార్డు సభ్యుడు నర్సింగ్ సైదులు మరియు 200 కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

## మహాలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

*చిట్యాల, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా స్థానిక కనకదుర్గ దేవా లయంలో శ్రీ మహాలక్ష్మి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కుంకుమార్చనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ షీలా సత్యనారాయణ, మేనేజర్ అంబటి నాగిరెడ్డి, డైరక్టరెడ్ల గంజివెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల కృష్ణ మూర్తి, సాయిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి, భక్తులు షీలా అనిత, పందిరి గీత, వేలుపల్లి సంధ్యారాణి, చందా నాగలక్ష్మి, దేవి, తెరటిపల్లి శిరీష, జెల్లా మహిత, శివకోటి శ్రీలక్ష్మి, మేడిశెట్టి ఝాన్సీ, పరమేశ్వరి, బూరుగు ఉషా, కేమా మంజుల, వినీత, శారద తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త*



నకిరేకల్ నియోజకవర్గ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం సమక్షంలో కాగ్రెస్‌లోకి చేరికలు జోరుగా సాగుతున్నాయి. బుధవారం మండలంలోని శేరుబావిగూడెం గ్రామ ఉపసర్పంచ్ బత్తుల జలంధర్ రెడ్డి, జోగు శ్రీను, నంద్యాల కరుణాకర్ రెడ్డి, శంకర్ రెడ్డి, వెల్దండ శంకర్ రెడ్డి, జోగు రాములు, చెరుకు స్వామి, లింగస్వామి, బొల్లెద్దు రమేశ్, అశోక్, నాగయ్య, మర్రి మల్లయ్య, దశరథ, శివ, అనప లింగస్వామి, జోగు చిరంజీవి తదితరులను వేముల వీరేశం పార్టీ కండువాలు కల్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు మరియు ముఖ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త*



మండలంలోని మాధవ యడవెల్లి గ్రామానికి చెందిన ఎర్రి కిరణ్ అనారోగ్యం కారణంగా బాధపడుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ వారి కుటుంబ సభ్యులకు బుధవారం ఫౌండేషన్ నుండి రూ.10,000/- ఆర్థిక సహాయం అందజేశారు.

## చిరుమర్తి గెలుపుకు అహర్నిషలు కృషి చేస్తాం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త*



నకిరేకల్ శాసన సభ్యులుగా చిరుమర్తి లింగయ్య గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామని పలువురు వార్డు సభ్యులు మరియు పలు కుల సంఘాల నాయకులు తెలిపారు. బుధవారం చిరుమర్తిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్న ఆరో వార్డు సభ్యులు చేపూరి రాజు, పట్టణానికి చెందిన పలు కులాల సంఘాల నాయకులు ఆయనకు బిఫాం పొందినందుకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన గెలుపుకు కృషి చేస్తామని బిఆర్ఎస్ గెలుపు అభివృద్ధికి బాట అని అందరికీ అవగాహన కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, యూత్ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పధకాలను ప్రతి ఇంటికి చేరవేయాలి - చిరుమర్తి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త*

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పధకాల యొక్క గొప్పతనాన్ని వాటి ప్రాముఖ్యతను ప్రతి ఇంటికి చేరవేసి ప్రచారంలో ప్రతి ఒక్కరినీ కలిసి బిఆర్ ఎస్‌కు మద్దతుఇచ్చేలా అవగాహన కల్పించాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు చిక్కుల లింగస్వామి, శంకర్ తదితరులు ఆయన సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరగా వారికి ఆయన పార్టీ కండువాలను కపి ్ప ప్రచారంలో చురుకుగా పాల్గొని పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువ నాయకులు మాదగోని రమేశ్, చిక్కుల యాదగిరి, వాడపల్లి నవీన్, ఎనుగుల శివ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా చండీ హోమం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త*



అత్యంత పవిత్రమైన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు మండలమంతటా ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడలరామలింగేశ్వర స్వామి దేవాలయ పుణ్య క్షేత్రంలో అమ్మవారి సన్నిధిలో ఉత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహించబడుతున్నాయి. ప్రతి రోజు అమ్మవారు వివిధ అలంకారాలలో భక్తులకు దర్శనమిచ్చి కోరినకోరికలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్నారు. ఉత్సవాలలో భాగంగా బుధ వారం చండీహోమాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోకంగా నిర్వహించి భక్తుల కోరికలు నెరవేర్చాలని సంకల్పం చేసి పూర్ణాహుతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, అర్చక బృందం, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు

*చిట్యాల, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*



నకిరేకల్ నియోజకవర్గ బిఎస్‌పి పార్టీ అభ్యర్థి మేడి ప్రియదర్శిని స్థానిక కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ ప్రచారాన్ని ప్రారం భించారు. రాష్ట్రంలో నీరు, పాలు దొరకుతాయో లేదో కాని మద్య ఏరులై పారుతుందని విమర్శించారు. బిఎస్‌పి అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాన ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జోగు శేఖర్, మునుగోటి సత్తయ్య, అవిరెండి ప్రశాంత్, యోగి, మహేష్, ఉదయ్ ఉన్నారు.

## దేవాలయాన్ని సందర్శించిన జిల్లా అధికారి

*చిట్యాల, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*



ఉమ్మడి నల్లగొండ జిల్లా దేవాలయ శాఖ సహాయ కమీషనర్ మహేంద్ర కుమార్ స్థానిక కనకదుర్గ దేవాలయాన్ని సందర్శించారు. దేవీ నవరాత్రుల సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం దేవా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ పూజారి వాసుదేవశర్మ, మేనేజర్ అంబటి నాగిరెడ్డి, చైర్మన్ షీలా సత్యనారాయణలు ఆయనకు స్వాగతం పలికారు. తమ తండ్రిగారైన గంగు భానుమూర్తి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు గంగు కృష్ణ చైతన్య లావణ్య దంపతులు విజయవాడ కనకదుర్గ అమ్మవారి పాదాల వద్ద ఉంచిన లక్ష్మిదేవి ప్రతిమలను అందజేశారు.

## మాజీ ఎమ్మెల్యే వీరేశం వర్గం నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు జోరు

*కేతేపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం బండపాలెం గ్రామ సర్పంచ్ వంగూరి జయమ్మ ప్రసాద్ ఆధ్వర్యంలో నకిరేకల్ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో వంగూరి సాగర్, చెన్నం శశాంక్, శశికాంత్, వంగూరి ప్రేమ్‌కుమార్ (మెజెస్) చింతల చెర్వు లాజర్ కండువా కప్పుకున్నారు. గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షులు మారం వెంకట్‌రెడ్డి, బండపాలెం దేవాలయ చైర్మన్ మారం మీనా రెడ్డి, గుర్రం కోటేశ్వర్, నకిరేకంటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికే పట్టం కట్టండి

ప్రతిపక్షాలకు షాకిచ్చిన కేసీఆర్ మేనిఫెస్టో

మూడవసారి కేసీఆర్ సీఎం కావడం గ్యారంటీ

అన్ని రంగాలల్లోను దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి

బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రమావత్ రవిందర్‌కుమార్



పెద్దఅడిశర్లపల్లి,అక్టోబర్18,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోను బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా జరిగిన అభివృద్ధి చూసి ప్రజలు పట్టం కట్టండని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవిందర్‌కుమార్ అన్నారు,బుధవారం నాడు నూతనంగా పిఏపల్లి మండలంలోని అంగడిపేట ఎక్స్-రోడ్డు వద్ద బీఆర్ఎస్ పార్టీ కార్యలయాన్ని ఆయన చేతుల మీదగా ప్రారంభించారు,అనంతరం ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుల అధ్వర్యంలో మండలంలోని ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది,ఈ సందర్భంగా కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే రవిందర్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన ఏకైన వ్యక్తి కేసీఆర్ అని పేర్కొన్నారు,అలాంటి నాయకుడిని ప్రజలు మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు,ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన మేనిఫెస్టో ప్రతిపక్షాలకు షాకిచ్చిందన్నారు ఆయన అన్నారు,బీఆర్ఎస్ గెలుపు కోసం గ్రామస్థాయి నుంచి ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ కోసం సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు,మరోసారి రాష్ట్రంలోను దేవరకొండ నియోజకవర్గంలోను బీఆర్ఎస్ పార్టీ జెండ ఎగరడం ఖాయం అని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి ,పీఏసీఎస్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్గూరి వల్లపురెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి నరితనర్సింహ్మ,సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునగాల అంజిరెడ్డి,స్థానిక సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి,కోదండపుర ం ఆలయ కమిటి చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండల్‌యాదవ్,బీఆర్ఎస్ రా ష్ట్ర నాయకులు భీల్యానాయక్, జిల్లా నాయకులు ముత్యంరావు, ముచ్చర్ల శ్రీకాంత్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సమిష్టి కృషితో హ్యాట్రిక్ విజయం

గొంగిడి సునీత



ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త : ఆలేరు అసెంబ్లీ ఎన్నికల్లో సమిష్టి కృషితో మూడవ సారి విజయం సాధించబోతున్నామని స్థానిక ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పారుపల్లిలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్‌ను నివాసానికి వెళ్ళి ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తన విజయానికి పూర్తిగా సహకరించి ఆశీస్సులు అందించాలని ఆమె భిక్షమయ్యను అభ్యర్థించారు. మూడవ సారి రాష్ట్రంలో బీఆర్ఎస్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధికారంలోకి రావడానికి ఆలేరు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయడానికి ముందుకు కదులుదామని ఆమె అన్నారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన ఐదేండ్ల పదవి కాలంలో పైసా పని కూడా చేయలేదని బూడిద భిక్షమయ్యగౌడ్ ఆరోపించారు. రాష్ట్రంలో కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళి విజయబావుటా ఎగురవేయాలని కోరారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు మందడి రామకృష్ణారెడ్డి బీసు చందర్‌గౌడ్, బూడిద రాములుగౌడ్, బాసిపోయిన ఉప్పలయ్య, లగ్గాని రమేష్‌గౌడ్, గడ్డం దశరథ, కోరే భిక్షపతి, పంజాల వెంకటేశం, తిరుమలరెడ్డి, చవిటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో యువత మా బలం మా బలగం

ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువ సైన్యం రెడీ

డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త : యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో ఆలేరు నియోజకవర్గ స్థాయి విద్యార్థి విభాగం నూతన కమిటీ ఏర్పాటు చేసే కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా సహకార కంఎద్ర బ్యాంక్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆలేరులో మొత్తం యువజన విభాగం, సోషల్ మీడియా విభాగం, విద్యార్థి విభాగం, నియోజకవర్గస్థాయి కమిటీలు పూర్తి అయిన సందర్భంగా మొత్తం 2000 మంది యువకులు ఆలేరు నియోజకవర్గ యువ సైన్యం రెడీ అయిందని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలాగా పని చేస్తారని, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించే కార్యాచరణలో భాగ్యస్వామ్యంలో అవుతారని తెలియజేశారు. ఈ విధంగా ఆలేరులో యువత మా బలం, బలగం అని తెలియజేస్తూ యువకులంతా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపులో ముఖ్యపాత్ర పోషించాలని ప్రతి ఒక్కరికి దిశానిర్దేశం చేశారు.



# తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శవంతమైన పాలన

- ఎన్నికల్లో టూరిస్ట్ మాదిరిగా వచ్చే వారిని నమ్మ వద్దు
- కుటుంబ సభ్యుడిలా అండగా ఉండి సేవ చేస్తా
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



అనంతగిరి ప్రభాతవార్త: అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ శివాలయంలో, శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో కోదడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్‌తో పాటు సతీమణి ఇందిరా కుమారుడు కళ్యాణ్-శ్రీయా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి అభిషేకాలు చేసారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు, ఘనస్వాగతం పలికారు. బొల్లం మల్లయ్య యాదవ్ దంపతులను వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాలువాలతో సత్కరించారు. దర్శనానంతరం వేదపండితులు మల్లయ్య యాదవ్ దంపతులకు ఆశీర్వచనం అందించారు. ఆలయ కమిటీ వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. గ్రామంలోని తిరుపతమ్మ దేవాలయం, గంగమ్మ తల్లి దేవాలయం, శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో వాడవాడల ప్రగతియాత్రను చేపట్టారు. వీదుల్లో మహిళలు స్వాగతం పలికగా పలువురు మహిళలు హారతులతో ఆశీర్వదించారు. ప్రగతి యాత్రను ఉద్దేశించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ..గ్రామాల సర్వతోముఖాభివృద్ధి కోసం కెసిఆర్ ప్రభుత్వం నిరంతరం పాటు పడుతుంది అని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గత పదేండ్లలో ఎంతో అభివృద్ధి జరిగింది అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కార్యకర్తలు, నాయకులు ఇంటింటికి వివరించాలని చెప్పారు. పేద ప్రజల సంక్షేమ కోసం వివిధ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేసిన ఘనత తమదేనన్నారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో దేశంలోనే ఆదర్శవంతమైన పాలన అందించడం జరుగుతుంది అని అన్నారు. గొండ్రియాల గ్రామంలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది అని తెలిపారు. గ్రామంలో కోట్ల రూపాయలతో చెక్‌డాం నిర్మించామని, తమ్మర టు గొండ్రియాల రోడ్డు నిర్మించామని తెలిపారు. పశువుల హాస్పిటల్ నిర్మించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మోసపోతామని తెలిపారు. మన ఓట్లు ఎంచుకొని అందుబాటులో లేకుండా పోయే, ఎన్నికల టూరిస్ట్ మాదిరిగా వచ్చేవారిని నమ్మవద్దని అని తెలిపారు. మీ సమస్య చెప్పుకోవాలంటే ఢిల్లీకో, బెంగుళూరుకో వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. మోసపోతే గోసా పడతామని తెలిపారు. ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నన్ను, ముఖ్యమంత్రి కేసిఆర్‌ను అత్యధిక మెజార్టీతో పోరాటాల గుటాబి జెండా ఎగరేస్తామని తెలిపారు. కెసిఆర్‌కు కోదాడలో మెజారిటీతో గెలిపించి కనుక ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర సరిహద్దు కృష్ణపట్టెలో పటిష్టమైన నిఘా

- 24 గంటలు తనిఖీలు
- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



చెక్‌పోస్ట్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

చింతలపాలెం అక్టోబర్ 18 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా సరిహద్దు ప్రాంతాలైన కృష్ణపట్టె పరివాహక ప్రాంతంలో పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్ీ ్ప రాహుల్ హెగ్డే అన్నారు. బుధవారం చింతలపాలెం మండలం దొండపాడు, బుగ్గమాదారం బల్లకట్టు, పులిచింతల ప్రాజెక్ట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర సరిహద్దు అంతర్ రాష్ట్ర పోలీస్ చెక్‌పోస్ట్‌లను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సూర్యాపేట జిల్లాలో అంతర్ రా ష్ట్ర సరిహద్దు ప్రాంతాలైన కృష్ణపట్టె కృష్ణానదీతీరం వెంట అంతర్ రా ష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్‌లను ఆరు ప్రాంతాల్లో ఏరా ్పటు చేసినట్లు తెలిపారు. సరిహద్దు రాష్ట్ర ్ం నుండి జిల్లాలోకి ఎలాంటి అ క్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఏరా ్పటు చేశామన్నారు. పోలీస్, రెవిన్యూ, ఫారెస్ట్, ఎక్సైజ్, జిఎస్‌టి, ఐటీశాఖ సిబ్బందితో చెక్‌పోస్ట్ నిర్వహిస్తున్నామని, 24 గంటలు సిబ ్బంది నిఘాలో ఉన్నారని ఎలాంటి అక్రమ నగదు, మద్యం, విలువైన ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు సరిహద్దు దాటి జిల్లాలోకి రాకుండా పహారా నిర్వహిస్తున ్నట్లు తెలిపారు. సిబ్బంది నిరంతరం అ ప్రమత్తంగా ఉండాలన్నారు. సరిహద్దు ప్రాంత అధికారులతో సమన్వయం చేసుకొని సమాచారం సేకరించి ప్రణాళిక ప్రకారం తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ ప్రకాష్, కోదాడ రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ బిఆర్ఎస్‌కు షాక్

### ఎంపి సమక్షంలో మరో ఇద్దరు కౌన్సిలర్లు చేరిక
### రెండు రోజుల్లో మున్సిపల్ వైస్ చైర్మెన్‌తో పాటు కాంగ్రెస్‌లో చేరిన ఏడుగురు కౌన్సిలర్లు



**నల్లగొండ, ప్రభాతవార్త :** నల్గొండ నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. బుధవారం బిఆర్ఎస్ పార్టీకి చెందిన మరో ఇద్దరు కౌన్సిలర్ హైదరబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపినర్, ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం నల్గొండ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌తో పాటు ఐదుగురు కౌన్సిలర్లు తిప్పర్తి మండలం రామలింగాలగూడెం ఎంపిటిసి, కనగల్ మండలం పొనుగోడు సర్పంచ్‌లు సైతం ఎంపి సమక్షంలో హస్తం గూటికి చేరారు. దీంతో అధికార బిఆర్ఎస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ పెరిగింది. నల్గొండ మున్సిపాలిటీలో మూడుసార్లు కౌన్సిలర్‌గా ఎన్నికైన బోయినపల్లి శ్రీనివాస్, రెండుసార్లు కౌన్సిలర్‌గా ఎన్నికైన ఎం.డి.సమీలు ఈరోజు ఎంపి సమక్షంలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వారికి హస్తం కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కౌన్సిలర్లు పార్టీలో చేరిన సందర్భంగా ఎంపి కోమటిరెడ్డి మాట్లాడుతూ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అంతా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ స్కీంలతో పాటు ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తుందని ఎంపి అన్నారు. మరో రెండు, మూడు రోజుల్లో నియోజకవర్గంలో పలువురు ఎంపిపిలు, జడ్పిటిసి, సర్పంచ్‌లు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలంతా కాంగ్రెస్‌లోకి వస్తారని అన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ నల్గొండ గడ్డ కాంగ్రెస్ అడ్డా అని అన్నారు. నల్గొండలో బిఆర్ఎస్ పని ఇక ఖతమేనని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోరు ఏకపక్షంగా నడుస్తుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని పేర్కొన్నారు.

# అల్లర్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

### ఎస్పీ రాహుల్ హెగ్డే




**మునగాల, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** ఎన్నికల నిర్వహణ, భద్రత చర్యలు పర్యవేక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే బుధవారం మునగాల పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రణాళికను, ఎన్ఫోర్స్మెంట్ పనులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల కలకోవ, నారాయణపురం, జగన్నాదపురం, నర్సింహులగూడెం, నేలమర్రి గ్రామాల చరిత్రను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మండల పరిధిలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా మానిటరింగ్ చేయాలని, సమస్యలను సృష్టించే వారిని ఎన్నికల నియామళి ప్రకారం ముందస్తు బైండోవర్ చేయాలని, గ్రామాల్లో శాంతియుత వాతావరణం ఉండేలా యువతకు, పౌరులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామాల్లో నిత్యం పర్యటిస్తూ పరిస్థితులు అదుపులో ఉంచాలని అన్నారు. ఎవరైనా అల్లర్లు సృష్టించినా, గొడవలు ప్రేరేపించినా ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట డీఎస్పీ ప్రకాష్, సీఐ వీర రాఘవులు, ఎస్ఐ లోకేష్, సిబ్బంది ఉన్నారు.

# కోవర్టులకు చెక్ పెడుతున్న గులాబీ నేతలు

### -ఎలా లీక్ అయ్యింది రహస్య సమాచారం

**గుండాల, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీలో చురుకుగా పని చేస్తున్నట్లే నటిస్తూ కాంగ్రెస్ పార్టీకి కోవర్టులుగా మారుతున్న కొంతమంది నేతలపై కొరడ ఝుళిపించేందుకు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు దృష్టి సారించినట్లు తెలుస్తుంది. పార్టీ అంతర్గత వివరాలను ఇతర పార్టీల నేతలకు ఎప్పటికప్పుడు చేరవేస్తూ పార్టీకి నష్టం చేసేందుకు పావులు కదుపుతున్న వ్యక్తులపై ఆరా తీసేందుకు ఆ పార్టీ నేతలు సమగ్ర వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడే కింది స్థాయి కార్యకర్తల నుండి మొదలుకొని బడా నాయకుల వరకు సముచిత స్థానం కల్పించేందుకు బీఆర్ఎస్ అధిష్టానం ఇప్పటికే సంకేతాలు ఇచ్చింది. ఇది ఇలా ఉంటే ఆలేరు నియోజకవర్గం పరిధిలోని కొన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీలో సీనియర్ నాయకులం తామేనంటూ ప్రచారం చేసుకుంటూనే మరోవైపు లోపాయకారిగా బేరసారాలు కుదుర్చుకుంటూ కాంగ్రెస్ పార్టీ కోవర్టులుగా మారి కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసేందుకు పావులు కదుపుతున్న వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలకు సమాచారం చేరడంతో అప్రమత్తమై అటువంటి వ్యక్తులను తొలుత మందలింపులతో ప్రశ్నిస్తున్నారు. అటువంటి వ్యక్తుల వ్యవహార శైలి మారకపోతుండడంతో తగిన సమయంలో వేటు వేసేందుకు ఆ పార్టీ అధిష్టానం సిద్ధమైనట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది. కాగా వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని బీఆర్ఎస్ వ్యూహాలు రచిస్తుంది. కానీ పార్టీలోని కొందరు వ్యక్తులు కాంగ్రెస్ కోవర్టులుగా పనిచేస్తున్నారని, ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా పార్టీ అధిష్టానం సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తుంది. మరోవైపు కొందరు బీఆర్ఎస్ లీడర్లు సైతం అభ్యర్థులను ఓడించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. అలాంటి వారు ఈ ఎన్నికల్లో పార్టీలోనే ఉంటూ తమ సొంత పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ప్రచారం చేసి ఓడించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ విషయాలన్ని గులాబీ బాస్ క్షేత్రస్థాయిలోని పార్టీలోని కీలక నాయకులను సదరు వ్యక్తుల వివరాలను అందించినట్లు సమాచారం. ఒకవైపు ముమ్మర ప్రచారం చేస్తూనే మరోవైపు అటువంటి వ్యక్తుల కదలికలను నిశితంగా



పరిశీలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కేసీఆర్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. ప్రత్యర్థి పార్టీలకు అంతు చిక్కకుండా రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నారు. ఆలేరు నియోజకవర్గంలో కొంతమంది నాయకులు పార్టీలో ఉంటున్నట్లు నటించడమే కాకుండా ఎటువంటి సభలు, సమావేశాలు నిర్వహించిన అనుమానం రాకుండా పాల్గొంటూనే విపక్షాల నేతలు వేస్తున్న ఎత్తులకు బీఆర్ఎస్ నేతలు వేస్తున్న పై ఎత్తులు వేస్తున్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు సెల్‌ఫోన్‌ల ద్వారా సమాచారాన్ని చేరవేస్తున్న వ్యక్తుల వివరాలు ఇటీవల డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డికి చేరినట్లు సమాచారం. అటువంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని కింది స్థాయిలోనే క్యాడర్‌కు సైతం సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు, నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియలు ఉండడంతో తమ బండారు బయటపడితే తమ రాజకీయ భవిష్యత్తుకే పెను ప్రమాదం తలెత్తే అవకాశాలు ఉంటాయని భావించిన కొంతమంది వ్యక్తులు తిరిగి కోవర్టు రాజకీయాలకు స్వస్తి చెప్పి పార్టీ కార్యక్రమాల్లో యధావిధిగా పాల్గొనే అధినేతల ఆశీస్సులు పొందడానికి పడరాని పాట్లు పడుతున్నట్లు తెలుస్తుంది.

# ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించిన ఇమ్యునైజేషన్ అధికారి



**గరిడేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని బుధవారం జిల్లా వ్యాధి నియంత్రణ టీకాల అధికారి వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా అధికారి వచ్చినప్పుడు ఆరోగ్యకేంద్రంలో వైద్యులు ఎవరు లేరు.స్టాఫ్ నర్సు, ఫార్మసిస్టు, ఆయుర్వేద స్టాఫ్ నర్సు ఉన్నారు. ఆరోగ్యకేంద్రానికి సంబంధించిన జనరల్ వైద్యాధికారి, ఆయుర్వేద వైద్యాధికారి విధులకు హాజరు కాలేదు. ఆరోగ్యసిబ్బందిని వివరాలు అడుగగా జనరల్ వైద్యాధికారి నరేష్ సెలవులో వెళ్లారని తెలిపారు. ఆయుర్వేద వైద్యాధికారి విధులకు హాజరు కాకపోవటంతో ఆరోగ్యకేంద్రానికి వచ్చే రోగులకు వైద్యం అందించేవారు ఎవరులేని విషయాన్ని గమనించిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి తెలిపారు. అనంతరం ఆరోగ్యకేంద్రాన్ని ఆయన పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు అందుబాటులో వైద్యులు ఉండి వైద్యం అందించాలన్నారు.

# కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

### అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



**కట్టంగూర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం ఆయన మండలకేంద్రంతోపాటు, అయిటిపాములలో వానాకాలం సీజన్ కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నల్గొండ మండలంలో అర్జాలబావి పి.ఏ.సి.ఎస్ కేంద్రాన్ని, చిన్న సూరారం గ్రామంలో ఐ.కె.పి కేంద్రాన్ని, కట్టంగూరు మండలంలో అయిటిపాములలో ఐ.కె.పి కొనుగోలు కేంద్రాన్ని, కట్టంగూరులో పి. ఏసి.ఎస్. కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వానాకాలం సీజన్ సంబంధించి వరి కొనుగోలు కేంద్రాలకు 6 లక్షల 75 వేల మెట్రిక్ టన్నులు వరి ధాన్యం వస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు. జిల్లాలో 213 వరి ధాన్యం కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అందులో పిఏసిఎస్ ద్వారా 116, ఐ.కె.పి ద్వారా 91, రైతు ఉత్పత్తి సంస్థల 6 ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ నాగేశ్వరరావు, డిఆర్‌డిఓ కాళిందిని, డి.సి.ఓ కిరణ్‌కుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్, ఎంపిడిఓ పోరెడ్ల సునీత, ఏపిఎం చౌగోని వినోద, ఏఫ్‌పిఓ అధ్యక్షురాలు చౌగోని సైదమ్మ, మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాస్, కారింగుల శంకర్, కొండ మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు కష్టపడి చదివి..ఉన్నత స్థానాలకు ఎదగాలి

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. పట్టణంలోని కలాల్‌వాడకు చెందిన మహేష్ ఇండియన్ నావీలోని అగ్నివీర్‌కు ఎంపికైన సందర్భంగా విద్యార్థి మహేష్‌ను అభినందించి ఘనంగా సన్మానించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల ఆసక్తితో ఇష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, పాఠశాలలకు మంచి పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, సాయిరాం, రాంబాబుయాదవ్, నక్క శ్రీనివాస్, ధనమ్మ, బంటు శ్రీనివాస్, శ్యామ్, గువ్వల శ్రీను, వెంకన్న, అదిలక్ష్మి, లక్ష్మమ్మ, ప్రమీల సైదమ్మ తదితరులు పాల్గొన్నారు. బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో సన్మానం:



ఇండియన్ నావీలోని అగ్నివీర్‌కు ఎంపికైన మిర్యాలగూడకు చెందిన నక్క మహేష్, స్పెషల్‌ఫోర్స్ బెటాలియన్‌లో మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెంకు చెందిన రమేష్‌లను బిఎల్ఆర్ బ్రదర్స్ బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరేష్, బంటు అంజి, బంటు రాంబాబు, శ్రీను, రమేష్, శ్రీకాంత్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆర్టీసిలో ప్రయాణించండి క్షేమంగా గమ్యానికి చేరండి

## మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

పురస్కారాలు పొందిన వారు మరింత ఉత్సాహంతో ఆర్టీసిని ప్రగతిపథంలో నడిపించాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసి డిపో ఆవరణలో జరిగిన ప్రగతి చక్ర పురస్కారాల ప్రధానోత్సవంలో ఆమె మాట్లాడుతూ ఆర్టీసి పల్లె వెలుగు బస్సులో బడికి వెళ్లి విద్యనభ్యసించి గ్రూప్–1 హోదాలో పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆర్టీసి బస్సుల్లో క్షేమంగా గమ్యం చేరుకొని ఆర్టీసిని బలోపేతం చేయాలని కోరారు. సెప్టెంబర్ మాసం ప్రగతి చక్రాల పురస్కారాలను అందజేస్తున్నామని డిపో మేనేజర్ బొల్లేదు పాల్ అన్నారు. పలువురు కండక్టర్లు, డ్రైవర్లు, కార్మికులు మహిళా కండక్టర్లకు



ప్రశంసాపత్రాలు, నగదు ప్రోత్సాహకాలను ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సంధ్యారాణి, ఎంఎప్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కెసిఆర్‌దే

మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 18 ప్రభాతవార్త

గ్రామాల సమగ్ర అభివృద్ధితో పాటు గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికే దక్కిందని మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రగతియాత్రను దామరచర్ల మండలంలోని కేశవాపురం, రామోజితండా, లావూరిబిక్కుతండా, నునావత్‌తండా తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రగతియాత్రను ఉద్దేశించి భాస్కర్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని గిరిజన లంబాడా తండాలు అత్యధికంగా దామరచర్ల మండలంలో ఉన్నాయని, తండాలను గ్రామపంచాయతీలుగా అప్‌గ్రేడ్ చేసి అభివృద్ధి



పనులు చేపట్టడం జరిగిందన్నారు. గిరిజన తండాల సర్వతోముఖాభివృద్ధి కోసం సిఎం కెసిఆర్ ప్రభుత్వం ప్రణాళికబద్దంగా కృషి చేయడం జరిగిందన్నారు. గత పదేళ్లగా ఈ ప్రాంత అభివృద్ధిలో తాను భాగస్వామిగా అయినందుకు సంతోషంగా ఉందన్నారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి తనకు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎఎంసి చైర్మన్ బైరం బుచ్చయ్య, ఎంపిపి నందిని రవితేజ, జడ్‌పిటిసి లలితఅంగోతు హాతీరాం, ఎఎంసి వైస్‌చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచులు సైదానాయక్, మాలోతు శ్రీను, సాయన్న , ఆదోతు శోభన్‌బాబు, మనోహర్, నగేష్, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చెక్‌పోస్ట్ సిబ్బంది వాహనాల తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనల ప్రకారం జిల్లా పోలీస్ యంత్రాంగం ముమ్మర వాహన తనిఖీలు చేస్తున్నారని జిల్లా ఎస్‌పి అపూర్వరావు తెలిపారు. బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి టెయిల్‌పాండ్ వద్ద ఏర్పాటు చేసిన అతర్ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్‌ను సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం జిల్లాలో వాహన తనిఖీలు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, నగదు, మద్యం,అక్రమ రవాణా, ఉచిత పంపిణీలు లాంటి వాటిపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. ఎవరైనా ఎలక్షన్ నిబంధనలకు విరుద్ధంగా రూ.50వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్లవద్దన్నారు. ఒక వేళ తీసుక వెళ్లల్సి వస్తే సరైన ఆధారాలు చూపించాలని కోరారు. ఎన్నికల నియమావళి అమల్లోకి ఉన్నందున పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్ మెంట్ వర్క్ జరుగుతుందని, ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టి మద్యం, నగదు, మాదకద్రవ్యాలు లాంటి



అక్రమ రవాణా చేయకూడదని అన్నారు. ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చెక్‌పోస్ట్ సిబ్బంది వాహనాల తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేయాలని ఎస్‌పి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్‌పి కె.వెంకటగిరి, రూరల్ సిఐ ముత్తినేని సత్యనారాయణ, ఎస్ఐ హరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలు

మోతె, అక్టోబర్ 18, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది బుధవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. సిబ్బంది రంగురంగుల



పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో అలంకరించారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు.




# దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు

కొండమల్లేపల్లి 18 ప్రభాతవార్త

దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకోని బుధవారం దుర్గామాత లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా రామాలయం, వాసవి మాత ఆలయాల్లో త్రీస్టార్ పేపర్ ప్లేట్స్ కంపెనీ ఎదుట, బిసి కాలనీ, దుర్గానగర్, పాతూరులో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాల ఎదుట ఆయా కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చందా ధనుంజయ, గౌరు వెంకటేశ్వర్లు, వరికుప్పల శేఖర్, లక్ష్మీనారాయణ, శంకర్, కామిశెట్టి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విధులకు ఆటంకం కలిగించిన జడ్‌పిటిసి భర్తకు జరిమానా

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

డ్యూటీలో ఉన్న పోలీస్ అధికారి విధులకు ఆటంకం కలిగించి, నెట్టేసి పారిపోయిన దామరచర్ల జడ్‌పిటిసి భర్త అంగోతు హాతీరామ్‌కు 5వేల జరిమానా విధిస్తూ జూనియర్ ఫస్ట్‌క్లాస్ మున్సిఫ్ కోర్టు ఒకటవ అదనపు జడ్జి బి.ఎస్.నాగసుమబాల తీర్పు వెలువరించారు. 2017లో ఓ కేసు నిమిత్తం రీకాల్‌కు హాజరైన హాతీరామ్ అప్పటి జడ్జి రీకాల్ డిస్మస్ చేస్తూ కస్టడికి తరలించాలంటూ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లును ఆదేశించగా తీసుకవెళ్లే క్రమంలో సదరు హాతీరామ్ వెంకటేశ్వర్లును నెట్టివేసి కోర్టు నుండి పారిపోవడంతో కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో నేరం రుజువు కావడంతో హాతీరామ్‌కు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.

# మాదిగల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా చేపట్టే మాదిగల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ టిఎస్ నియోజకవర్గ ఇంచార్జి రామాంజిసైదులు అన్నారు. స్థానికంగా బుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే వర్గీకరణ చేపడుతామన్న బిజెపి మాటలు నీటి మూటలుగా మిగిలిలాయన్నారు. ప్రభుత్వ పథకాలలో మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి నూకపంగ కాశయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి పుల్లెంల ఏడుకొండలు, కందుల పెద్ద సైదులు, పలు మండలాల బాధ్యులు ఇంద్రపల్లి శ్రీనివాస్, సత్యంపాల్, నాగరాజు, రామకిరణ్, మీసాల సైదులు, శ్రీనివాస్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మహిళా సిబ్బందికి చీరల పంపిణీ

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మహిళ సిబ్బందికి దాసరి జ్యోతి ఆమె నాన్న జ్ఞాపకార్థం బతుకమ్మ పండుగ సందర్భంగా చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మరియమ్మ, ఏఎన్ఎంలు శోభారాణి, అనిత, సంధ్య, ఆశా కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మోతె, అక్టోబర్ 18, ప్రభాతవార్త: రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని తాసిల్దార్ ప్రకాష్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్‌కు 2203రూ, బి గ్రేడ్‌కు 2183రూ, చెల్లించడం జరుగుతుందని అన్నారు. వడ్లల్లో తాలు, మట్టిపెల్లలు లేకుండా 17శాతం తేమ శాతం ఉంటే ప్రభుత్వం మద్దతు ధర అందించడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఆరబోసుకొని సెంటర్ వద్దకు తీసుకురావాలన్నారు. దళారుల చేతుల్లో రైతులు మోసపోకుండా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటాచారి, ఏపీఎం నరసింహా, సీసీలు శ్రీనివాస్, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

పెన్‌పహాడ్, అక్టోబర్ 18, ప్రభాతవార్త: రైతుల సంక్షేమం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం అజయ్‌నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మహమ్మదాపురం, అనాజిపురం గ్రామాల్లోని ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని నిర్వాహకులు తెలిపిన విధంగా ధాన్యాన్ని తరలించిన వెంటనే వారికి పత్రాలను అందించాలని కోరారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2203, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2183, చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ సైదులు, వీఓఏలు విజయ, ధనలక్ష్మీ, నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం

ఆలేరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:



ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో భారతీయ రాష్ట్ర సమితి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మాట్లాడుతూ ఆలేరు అభ్యర్థి గొంగిడి సునీత గెలుపు ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ పార్టీ తరపున సైనికుని లాగా పనిచేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తొమ్మిదేళ్ల పాలనలో ఎంతో ఆలేరును అభివృద్ధి చేసి సంక్షేమ ఫలాలను అందించిన ఘనత బీఆర్ఎస్‌దే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మాధవి, వెంకటేష్, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, శంకర్‌గౌడ్, మహేశ్వరి, గంగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారా ఉద్యోగుల సంఘం మండల కమిటీ

పెన్‌పహాడ్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:



బంజారా ఎంప్లాయిస్ సేవ సంఘం నూతన మండల కమిటీని ఏపీఎం అజయ్‌నాయక్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. కాగా మండల అధ్యక్షులుగా లింగాల గ్రామపంచాయితీ కార్యదర్శి దరావత్ రమేష్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా ధరావత్ మనోజ్‌నాయక్, ఉపాధ్యక్షులుగా వాంకుడోత్ కళావతి, గుగులోత్ ఇందిరా, దరావత్ సంధ్య, కోశాధికారిగా అజ్మీర హుస్సేన్ నాయక్, గౌరవ సలహాదారులుగా రమావత్ గోపినాయక్, భుక్యవత్ కృష్ణ సందీప్, కార్యదర్శులుగా ఆంగోత్ యాదగిరి, భూక్యా విజయ, రాములునాయక్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో దరావత్ రఘుపతినాయక్, గుగులోత్ రమేష్‌నాయక్, గుగులోతు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహం కాలేదని మనస్థాపం చెంది వ్యక్తి బలవన్మరణం

పెన్‌పహాడ్, అక్టోబర్ 18, ప్రభాతవార్త: వివాహం కాలేదని మనస్థాపం చెంది వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లింగాల గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ దార వెంకట్‌రత్నం తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తడకమళ్ల మదు కుమార్(53) తనకు ఇద్దరు అన్నలు, ముగ్గురు అక్కలు ఉన్న వారు వారి వృత్తి రీత్యా వేరు వేరు ప్రాంతాల్లో నివసిస్తున్నారు. కాగా మృతునికి ఈరోజు వరకు పెండ్లి కాలేదు మృతుడు ఇంటి వద్దనే ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. పెండ్లి కాలేదని రోజు తీవ్ర మనస్థాపం చెందేవాడు మంగళవారం రాత్రి సుమారు 8 గంటలకు తన పెద్ద సోదరుడు యాదగిరి లక్ష్మీ నర్సింహారావుతో యోగా క్షేమాలు మాట్లాడాదని మృతుడు తన చావుకు ఎవరు కారణం కాదని జీవితం వీడాలనే విరక్తితో చనిపోవుచున్నానని డెత్ నోట్ వ్రాసుకొని తన ఇంటి వసారాలో పైకప్పు ఇనుప రాడ్‌కు త్రాడుతో ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుని సోదరుడు యాదగిరిలక్ష్మీనర్సింహారావు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.



సూర్యాపేట వార్త

# అన్నపూర్ణ దేవిగా కనకదుర్గ

పెన్‌పహాడ్, అక్టోబర్ 18, ప్రభాతవార్త: కనకదుర్గ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4వ రోజు బుధవారం అన్నపూర్ణాదేవిగా కనకదుర్గ అమ్మవారు భక్తు లకు దర్శనం ఇచ్చారు. ఈ సం ద ర్భంగా వివిధ గ్రామాల్లో ఏ ర్పాటు చేసిన కనకదుర్గ విగ్రహాల వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. లింగాల కనకదుర్గ దేవాలయంలో పురోహితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ ఆలయానికి విచ్చేసిన భక్తులకు మహిళలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కేసిరెడ్డికోటిరెడ్డి, శ్రీవాసవి దంపతులు, సర్పంచ్ మామిడి వెంకన్న, శోభ రంగారెడ్డి, ఏసు రాజు, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఒగ్గు బీర్ల కళాకారుల సంఘం మండల అధ్యక్షులుగా మల్లెల శ్రీకాంత్

ఆలేరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ 12వ వార్డుకు చెందిన ఆలేరు మండలం ఒగ్గు బీర్ల కళాకారుల సంఘం నూతన మండల అధ్యక్షులుగా మల్లెల శ్రీకాంత్‌ను ఎన్నుకోవడం జరిగిందని, బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో బీరప్ప గుడి ఆవరణంలో నూతన కమిటీ సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా గవ్వల అయిలయ్య, బండి ఎర్రప్ప, ఉపాధ్యక్షులుగా బండి రమేష్, ఒగ్గు సత్తయ్య, కోశాధికారిగా బండి వెంకటేష్, సహాయ కార్యదర్శి ఒగ్గు మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా ఒగ్గు మహేష్, ఒగ్గు వెంకటేష్, మల్లెల మహేష్, బండి శ్రీను, గవ్వల స్వామి, ప్రచార కార్యదర్శిగా జూకంటి మల్లేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా మల్లెల శ్రీకాంత్ మాట్లాడుతూ ఒగ్గు బీర్ల కళాకారుల సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, నాకు సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి సత్తయ్య, బండి బీరప్ప, బండి సంపత్, పుప్పాల సిద్దులు, కర్రె మహేష్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది

ఆలేరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:




దేశ భవిష్యత్తు విద్యార్థుల, యువత చేతిలోనే ఉందని ఆలేరు ప్రముఖ విద్యానేత్త శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండిరాజుల శంకర్ అన్నారు. బుధవారం రోజున ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక వీఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాలం అయ్యప్ప అధ్యక్షతన జరిగిన స్వాగత వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బండిరాజుల శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కటకం వెంకటరామయ్య, చంద్రశేకర్, వైస్ ప్రిన్సిపల్ ఉప్పలి రాజు అధ్యాపకులు పరుషరాములు, మానస, బాస్కర్, మదుసుదన్, వీరాచారి, సునంద, కమలాకర్, క్రిష్ణ, ఉప్పాచారి, రమేష్, జ్యోతి, ఇందిరా, సింధు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోల్లు వెంటనే ప్రారంభించాలి

వలిగొండ ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత 15 రోజులుగా రైతులు మార్కెట్‌లలో ధాన్యం తెచ్చి పోస్తున్న ప్రభుత్వం కొనుగోళ్లను ప్రారంభించకపోవడంతో రైతులు బయట ప్రైవేటు వ్యక్తులకు విక్రయించుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోళ్ల ప్రారంభం కాకపోవడంతో రైతులు పంట సాగుచేసిన సమయంలో చేసిన అప్పుల్ని తీర్చలేక ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభమవుతాయో అర్థం కాక బయట ప్రైవేటు విక్రయదారుల వద్ద తక్కువ ధరలకు అమ్ముకొని మోసపోవాల్సి వస్తుందని అన్నారు. మరొక వైపు రూ.లక్షలోపు పంట రుణాలు మాఫీ కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లను ప్రారంభించి రైతులను



ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంఓల సీపీఎం మండల కార్యవర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సిపిఎం పట్టణ నాయకులు కవిడే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.బీ.నగర్‌లో కో.ఆపరేటివ్ బ్యాంకు ప్రారంభం

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

పోచంపల్లి కో.ఆపరేటివ్ బ్యాంకు 8వ శాఖను ఎల్.బీ.నగర్ పట్టణం నందు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రిటైర్డ్ జనరల్ మేనేజర్ బీ.దుర్గాప్రసాద్‌రావు చేతులమీదుగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకటబాలసుబ్రహ్మణ్యం, సీఈవో సీత శ్రీనివాస్‌లు మాట్లాడుతూ .. బ్యాంకు యొక్క సేవలను ఎల్.బీ.నగర్ పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ ప్రత్యేక ఆహ్వానితులుగా వి.నర్సింహారెడ్డి, తెలంగాణ కో.ఆపరేటివ్ ఆర్బన్ బ్యాంకు ఫెడరేషన్ చైర్మన్, జి.మధన గోపాల్‌స్వామి వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఫెడరేషన్ ముఖ్య అతిధులుగా బ్యాంకు మాజీ చైర్మన్ సీత హరినాథ్, కర్నాటి పాడు చిట్టిపోలు శ్రీనివాస్, సూంపల్లి రమేష్, డైరెక్టర్‌లు



బోగ విజయ్‌కుమార్, చిక్క కృష్ణ, పున్న లక్ష్మీనారాయణ, కొండమడుగు ఎల్లస్వామి, కడవేరు కవిత, పిల్లలమర్రి అర్చన, రాపోలు వేణు, బిట్ట భాస్కర్, బ్యాంకు మేనేజర్ ఏసీహెచ్ నర్సింహ్మా, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు బిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులు పగలు శత్రువులు రాత్రి మిత్రులు

బొమ్మలరామారం ప్రభాతవార్త:



ఆలేరు నియోజకవర్గంలో టిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ అభ్యర్థులు పగలు శత్రువులని రాత్రి రియల్ ఎస్టేట్ మిత్రులని నాగినేని పెల్లి ఎంపిటీసీ రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ..ఇద్దరు అభ్యర్థులు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసి లక్షలు సంపాదించారని ఆయన ఆరోపించారు. ఎంపీటీసీ అయినప్పటి నుండి ఆస్తులు పొడగట్టుకుని ప్రజాసేవ చేశానని తనపై కొందరు స్వార్థపరులు నీచ రాజకీయాలు చేస్తూ ఆరోపణలు చేస్తున్నారని అలాంటివారు ప్రజాసేవ చేయకుండా నాయకుల పేరు చెప్పుకొని లక్షలు సంపాదించారని ఆయన ఆరోపించారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తున్న తనపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు.తుర్కపల్లి మండలం మాదాపురం, ములకలపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో ఆలేరు ప్రాజెక్టు సెక్టార్‌లో జిల్లా మహిళా సాధికారత బృందం సఖి కేంద్రం మహిళలకు అత్తలకు, అమ్మలకు మహిళా సాధికారతపై లింగ సమానత్వము గూర్చి, అదేవిధంగా గృహంస చట్టం బాల్య వివాహాలు, ఆర్థిక అభివృద్ధి, ఆర్థిక స్వతంత్రం గురించి అత్యవసర సమయాల్లో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్‌లా 181, 1098 పై అవగాహన కల్పించారు. సఖి కేంద్రం సిబ్బంది లావణ్య, జిల్లా మహిళా సాధికారత బృందం సభ్యులు భార్గవి, నిఖిత, మనీషా, అంగన్వాడీ టీచర్లు సులోచన, శ్యామల, భాగ్యలక్ష్మి, మహిళలు, అత్తలు, అమ్మలు, పాల్గొన్నారు.

## ఆలేరు టిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షులుగా దండు

బొమ్మలరామారం ప్రభాతవార్త:

ఆలేరు బిఆర్ఎస్వీ యూత్ ఉపాధ్యక్షులుగా మండలంలోని తిమ్మాపూర్ గ్రామ ఉపసర్పంచ్ దండు యాదగిరిని నియామక పత్రాన్ని మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అందజేశారు. అనంతరం ఆయన మాటాల్డుతూ..తన పై నమ్మకం ఉంచి నియమించినందకు గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించడానికి కృషి చేస్తానని అన్నారు.



## భూదాన్ పోచంపల్లి మండలంలో పర్యటించిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



భూదాన్ పోచంపల్లి మండలంలోని జూలురు, రామలింగంపల్లి, గౌస్ కొండ, ఇంద్రియాల, శివరెడ్డిగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజల కష్టాలు తీరుతాయని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, అలాగే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలను ప్రజలకు వివరించారు. పలు పార్టీల నుచి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు సామా మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామా మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసుల అంజయ్య గౌడ్, బండారి ప్రకాష్ రెడ్డి, ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్‌ఫోన్‌ను అప్పగించిన ఎస్సై

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

మండలంలోని ఉప్పలపహాడ్‌కు చెందిన సైరెడ్డి రాధిక ఈ నెల 20న తన మొబైల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నది. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా సెల్‌ఫోన్‌ను కనిపెట్టి రాధికకు అప్పగించినట్లు ఎస్సై డీ.నాగరాజు తెలిపారు.



యాద్రాద్రి భువనగిరి

వార్త

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న మీసాల గణేష్

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



భూదాన్ పోచంపల్లి మండలం భీమనపల్లి గ్రామానికి చెందిన మీసాల గణేష్‌కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకోవడం జరిగింది. అక్టోబర్ 15వ తేదీ న్యూఢిల్లీలో జరిగిన ఆలిండియా బహుజన రైటర్స్ నాల్గవ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సాహిత్యాన్న ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్యా అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయడం జరుగుతుందని, ఇండియాలోని 27 రాష్ట్రాల నుండి సుమారుగా 1000 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్‌కి హాజరయ్యారు. వీరితోపాటు ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షుడు మాన్వీర్ సింగ్ పర్భ, నేషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.విజయ లలిత, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షలు ఏం.గౌతం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

వలిగొండ ప్రభాతవార్త:



స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దసరా సెలవులు ప్రభుత్వం ప్రకటించడంతో బతుకమ్మ వేడుకల్లో భాగంగా బుధవారం విద్యార్థినీలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. కళాశాల నిర్మాణ దాత పైళ్ల మల్లారెడ్డి సాధన(వీజేఏ) కళాశాలకు కలర్లు వేయించగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మికాంత్‌కుమార్, అధ్యాపకులు విక్రం బాబు, సోమశేఖర్, సుందర్, వెంకట చారి, మురళి, విజయ్, ప్రభాకర్, స్వప్న, మృదుల, విశాలాక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా బత్తిని నగేష్ గౌడ్

వలిగొండ ప్రభాతవార్త:



వలిగొండ మండల కేంద్రానికి చెందిన బత్తిని నగేష్ గౌడ్ మండల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా బుధవారం జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ నియామక పత్రాన్ని అందించారు. మండల కేంద్రానికి చెందిన కుందారపు శివను జిల్లా కార్యదర్శిగా నియమించి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు అందరిని కలుపుకోని కృషి చేస్తామని అన్నారు. మా ఎన్నికకు సహకరించిన అనిల్‌కుమార్‌రెడ్డికి, ఎంపీపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పోతుశెట్టి వెంకటేశ్వర్లు, కృతజ్ఞతలు తెలిపారు.

# మేనిఫెస్టోలో రైతులకు సరైన హామీ ఇవ్వని ప్రభుత్వాలు

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 18 (ప్రభాతవార్త)

రా ష్ట్రవ్యాప్తంగా ఎన్నికల జాతర సాగుతున్న తరుణంలో రైతుల రక్షణ కోసం మాత్రం ఏ పార్టీ కూడా ఎన్నికల ప్రణాళికలో హామీ ఇవ్వలేదని ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు అన్నారు. హుజూర్‌నగర్ మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) డివిజన్ కమిటి విస్తృతస్థాయి సమావేశం డివిజన్ అధ్యక్షులు మేకల కనకారావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల జాతర ఊపందుకుందని అన్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదం మరోసారి జోరందుకుందని తెలిపారు. ఎన్నికల ప్రచారానికి వచ్చే రాజకీయ పార్టీలను రైతుల పక్షాన నిలబడి



ప్రశ్నించాలని కోరారు. 'వ్యవసాయాన్ని కాపాడండి- రైతుని రక్షించడం' అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రణాళిక కాలంలో 5.1 కోట్ల టన్నుల ఆహార ఉత్పత్తులు నేడు 32 కోట్ల టన్నులు పెరిగినా నాడు లేని ఆకలి ఆత్మహత్యలు నేడు ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. అదేవిధంగా ఏఐకెఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దేవిడ్‌కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలను కూడా నేటికి అమలు చేయకుండా రైతులను నట్టేట ముంచిందని వారన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికి సగం మంది కూడా రుణమాఫీ జరగలేదన్నారు. వెంటనే అర్హులైన ప్రతి ఒక్క రైతుకీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించి రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు. రైతుల రక్షణకు రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో ఏం చేస్తారో ప్రకటించాలని అఖిల భారత రైతుకూలీ సంఘం హెచ్చరిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య, డివిజన్ నాయకులు నాగయ్య, మీసాల వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి వెంకన్న, సరోజన, లక్ష్మి,రామలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కోల్పోయిన ప్రతి పేదవానికి ఇల్లు ఇప్పిస్తా

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 18 (ప్రభాతవార్త)

రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన చింతలబజార్ కాలువకట్ట నిర్వాసితులకు ఈసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇల్లు ఇస్తానని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. పట్టణంలోని మున్సిపాల్టీ పరిధిలో 24వ వార్డులో చింతలబజార్ కాలనీవాసులను ఆయన బుధవారం కలిసి మాట్లాడారు. ఎన్ఎస్‌పి కాలువ రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన పేదలు అధైర్యపడవద్దని ప్రతి ఒక్కరికీ పక్కా గృహాలు మంజూరుచేస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రాష్ట్రంలో సిఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ది దేశంలో ఏ రాష్ట్రంలో జరగలేదన్నారు. సిఎం కెసిఆర్ ఆశీస్సులతో నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల అభివృద్ది పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. 70 సంవత్సరాలుగా జరగని అభివృద్ది తన పాలనా కాలంలో జరిగిందన్నారు. నియోజకవర్గంలో పార్టీ ఫిరాయింపులు చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారని ఫిరా యింపు ప్రోత్సహిస్తున్న వారికి ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రతి గడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై



ఉందన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను గెలిపించి సిఎం కెసిఆర్‌కు కానుక ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, నాయకులు బెల్లంకొండ అమర్, ఇలవల గోపీనాథ్‌రెడ్డి, జక్కుల శంభయ్య, దొంగరి వీరారెడ్డి, కర్నె నాగరాజు, చింతకాయ మల్లయ్య, మర్రి రవీందర్‌రెడ్డి, వల్లభదాసు సైదులు, చంద్రగిరి రాము, బెల్లంకొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 18 (ప్రభాతవార్త)

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని నల్లగొండ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపి క్యాంప్ కార్యాలయంలో పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు అయిల వెంకన్న, పశ్య వెంకటరెడ్డి, పులిచింతల వెంకటరెడ్డి, జక్కుల శంభయ్య, అయిల సత్యనారాయణతో పాటు పలువురు నాయకులు ఎంపి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని తన హాయాంలోనే ఎంతగానో అభివృద్ది చేశానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అరాచకాలను, అవినీతిని తట్టుకోలేక నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ



కార్య క్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, బాచిమంచి గిరిబాబు, తండు ప్రసాద్, కొలపూడి యోహాన్, లచ్చిమల్ల నాగేశ్వరరావు, కోడి ఉపేందర్‌యాదవ్, కోటేశ్వరరావు, ఉద్దండు, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# రావులపెంటలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

వేములపల్లి, అక్టోబర్ 18 (ప్రభాతవార్త):

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని రావులపెంట గ్రామపంచాయతీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని రావులపెంట గ్రామంలో సర్పంచ్ దొంతిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామంలోని ఆడపడుచులు ప్రతి ఇంటి నుండి కుటుంబసమేతంగా తరలి వచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. రామరామ ఉయ్యాలో శ్రీరామ ఉయ్యాలో, ఒక్కొక్క పువ్వేసి చందమామ పాటలు పాడుకుంటూ ఆటలు ఆడి సందడి చేశారు. బతుకమ్మ పండుగ సంబరాలను చూసేందుకు గ్రామంలోని చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు బతుకమ్మతో ఆడే ప్రదేశానికి తరలిరావడంతో సందడి వాతావరణం నెలకొంది.సర్పంచ్ దొంతిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్క అక్కాచెల్లెళ్లకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు బతుకమ్మ అన్నారు. టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు పిండి సతీష్‌రెడ్డి, నాయకులు కందులనాగిరెడ్డి, ఉపసర్పంచ్ తరి సైదులు, వార్డు సభ్యులు శ్రీలం సైదులుగౌడ్, రామచంద్రం, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

## మున్నూరు కాపుసంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ధూళిపాల శ్రీనివాసరావు

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 18 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా హుజూర్‌నగర్ పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావును నియమిస్తూ బుధవారం రాష్ట్ర మున్నూరు కాపుసంఘం అధ్యక్షులు కొండా దేవయ్య నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి సంఘ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలోమున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, కొట్టు శేఖర్, మున్నూరు కాపుసంఘం రాష్ట్ర నాయకులు మహేందర్ తదితరులుపాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలో పట్టుచీరల పట్టివేత

మోతె, అక్టోబర్ 18, (ప్రభాతవార్త)



: ఎన్నికల సందర్భంగా మండల పరిధిలోని మామిళ్లగూడెం సరిహద్దులో టోల్ ప్లాజా వద్ద చెక్ పోస్టు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. వాహనాల తనిఖీలో భాగంగా బుధవారం సరైన ఆధారాలు లేకుండా ఐదు లక్షల విలువచేసే పట్టు చీరలను పోలీసులు పట్టుకున్నారు. తెలిసిన వివరాల ప్రకారం ఖమ్మం పట్టణానికి చెందిన స్కంద వెంకటరమణ జువెలరీ, చీరల వ్యాపారం చేస్తుంటాడు. వ్యాపారంలో భాగంగా హైదరాబాద్‌లో చీరలు కొనుగోలు చేసి ఖమ్మం వెళ్తుండగా టోల్ ప్లాజా వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుబడ్డారు. కొనుగోలు చేసిన వాటికి సరైన ఆధారాలు చూపించకపోవడంతో అధికారులు వాటిని సీజ్ చేశారు. సుమారు వాటి విలువ ఐదు లక్షలు ఉంటుందని సీఐ వీరరాఘవులు తెలిపారు. నడిగూడెం ఎస్ఐ ఏడుకొండలు, మోతె ఎస్ఐ దేగల వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## చల్లూరులో బీర్ల ఫౌండేషన్ సాయం

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన బడే బాలరాజు కుటుంబాన్ని బుధవారం పరామర్శించి, మనోధైర్యం నింపి, కుటుంబానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్య సహకారంతో 50 కేజీల బియ్యం అందించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బింగి కరుణాకర్ సహకారంతో రూ.3వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బొంత సుధాకర్, మాజీ సర్పంచ్ బడే ఎల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ భీమగాని బాల్ నర్సయ్య, మాజీ వార్డు మెంబర్ మునిగడప కనకయ్య, మాజీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బడే రామచంద్రం, మీస ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి అక్టోబర్ 18 (ప్రభాతవార్త)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం

తుర్కపల్లి (ప్రభాతవార్త):

తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడప కాంగ్రెస్ కార్యక్రమంలో ఇంటింటా 6గ్యారంటీల కార్డులను ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటా 6గ్యారెంటీల కార్డులను ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి దొనికేన వెంకటేష్, యాదాద్రి భువనగిరిజిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బోయిని సరిత, తుర్కపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, వీరారెడ్డి పల్లి ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఓబిసి అధ్యక్షుడు రామగోని వెంకటేష్, తిరమలాపూర్ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, తిరుమలాపూర్ ఓబీసీ అధ్యక్షుడు ఈద రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ దయాకర్ రెడ్డి, అయినాల మహేందర్ రెడ్డి, కొండ మహేష్, జల్తార్ జాంగీర్, యాదగిరి, మరివేణు రెడ్డి, వట్టిపల్లి కరుణాకర్, ధోనికన ముత్యాలు, బోయిన పాండు, వంగ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

అడ్డగూడూరు (ప్రభాతవార్త):

పది సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిని ఓట్లు అడగాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని కోటమర్తి, చిర్రగూడూరు, చౌళ్లరామారం గ్రామాల్లో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల ప్రత్యేక సమావేశాన్ని బుధవారం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ విజయానికి అనుసరించాల్సిన కార్యాచరణపైన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఇందుకోసం 10సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రతి ఇంటి గడపకు తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ పార్టీ పాలనలో సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుకున్న ప్రతి ఒక్కరితో మమేకం కావాలని పార్టీ నాయకులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి



అంజయ్య, జడ్పిటిసి జ్యోతి అయోధ్య, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్, మహేంద్రనాథ్, గ్రంథాయల చైర్మన్ విష్ణువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ పోగుల నర్సిరెడ్డి, సర్పంచ్ కుమ్మంపాటి పరమేష్, నాయకులు మెట్టు భాస్కర్ రెడ్డి, తోట కృష్ణారెడ్డి, దర్శనాల మహేందర్ ఆయా గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయాధికారుల ఆధ్వర్యంలో అవగాహన

మోత్కూర్ (ప్రభాతవార్త):



మోత్కూర్ మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కె.స్వప్న రైతులతో మాట్లాడుతూ.. వేలిముద్ర విధానం ద్వారా ఆధార్ ప్రామాణీకరణ చేయించుకోవాలని, ఈ ప్రక్రియ పత్తి, వరి పంటను అమ్ముటకు కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వెళ్ళేకంటే ముందే చేసుకోవాలని రైతులకు తెలిపారు. అలాగే పంట రుణ మాఫీకి సంబంధించిన ఏమైన అనుమానాలుంటే సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రదించవాలని, పిఎం కిసాన్ పథకానికి సంబంధించి రైతులు ఎవరైతే ఇంకా ఆధార్ నెంబర్‌కి ఫోన్ నెంబర్‌కి, బ్యాంక్ అకౌంట్‌కి ఆధార్ నెంబర్‌ని లింక్ చేసుకోలేదో తొందరా లింక్ చేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే ఆయిల్ పామ్ పంటకు సంబంధించి ప్రోత్సాహకాలు ఎక్కువగా ఉన్నాయి, కోతులకు ప్రత్యామ్నయంగా ఉంది కావున రైతుల ఆయిల పామ్‌కు సాగు దిశగా ఆలోచన చేయాలని తెలిపారు్ మోత్కూర్ వ్యవసాయ విస్తరణ అధికారి టి.గోపినాథ్, రైతులు పద్మ, రోశిరెడ్డి, కృష్ణయ్య, వెంకటయ్య, లింగయ్య, వెంకటరెడ్డి, రామాచారి పాల్గొన్నారు.

## గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి గెలుపు తథ్యం

మోటకొండూర్ (ప్రభాతవార్త):

ఆలేరు అభివృద్ధిని చూసి, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ముచ్చటగా మూడోసారి గెలువు తథ్యమని ఆలేరు నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన యూత్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేయాలని అన్నారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ గణ విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు భూమండ్ల సుధీర్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి వెంకటేష్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి దడిగే మధు, సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు, యూత్ అధ్యక్షులు బొట్ల మహేష్, మండల నాయకులు మల్ల వెంకటేష్, పల్లపు మధు తదితరులు పాల్గొన్నారు.






## డాక్టర్ పిలమర్తి రవికి టికెట్ ఇవ్వాలి

నూతనకల్, అక్టోబర్ 18, (ప్రభాతవార్త):



తెలంగాణ ఉద్యమానికి ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా విద్యార్థుల్లోకానికి నాయకత్వం వహించి తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించినటువంటి డాక్టర్ పిలమర్తి రవికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తుంగతుర్తి టికెట్ ఇవ్వాల్సిందిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ చైర్మన్‌గా మిట్ట గడుపుల రమేష్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం ఆలయంలో పిడమర్తి రవికి కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే టికెట్ కావాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో మాదిగ సామాజిక వర్గానికి 60 వేలకు పైన ఓట్లు కలిగి ఉన్నారని, తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకపోవడంతో తీవ్ర నిరాశ, ఆవేదన, వివక్షతకు గురవుతున్నారని ఆవేదన తెలిపారు. ఈ ప్రాంతంలో సమస్యల మీద పరిపూర్ణమైన అవగాహన కలిగిన వ్యక్తిగా డాక్టర్ పిడమర్తి రవికి అవకాశం ఇవ్వాలని తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలను కోరడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి పరుశరాములు, మరికంటి నవీన్, కందుకూరి శ్రీకాంత్, నగేష్, నకరకంటి మదుసుదన్, బిక్కుమల్ల మాజీ సర్పంచ్ కొమ్ము నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 6వ వార్డు అధ్యక్షులుగా పల్లె శ్రీనివాస్

ఆలేరు, అక్టోబర్ 18, (ప్రభాతవార్త):



ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్‌పేటలో బుధవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్ అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. 6వ వార్డు బహదూర్ పేట కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా పల్లె శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు గజరాజు ప్రకాష్ యూత్ అధ్యక్షులు పర్శ నరేష్ ఉపాధ్యక్షులు నీల కార్తీక్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుళ్ల సిద్దులు, వట్టిపల్లి సిద్దిమల్లయ్య, మాజీ సర్పంచ్ కుళ్ల నర్సింహులు, అంగడి ఆంజనేయులు, బీదని బాస్కర్, వినయ్, కార్తీక్, ఉత పవన్, రాజేస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమాతా యూత్ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమం

నూతనకల్, అక్టోబర్ 18, (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని శ్రీమాతా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీదుర్గామాత మండపం వద్ద మహాఅన్నదాన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు దాతలు గిలకత్తుల జీడయ్య జ్ఞాపకార్థం వారి ఇస్మాయిల్ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎంపీపీ బూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ రమా మల్లారెడ్డి, ఎస్ఐ సీహెచ్ నరేష్, ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలపై విస్తృత ప్రచారం



అనంతగిరి ప్రభాతవార్త:
కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలు ప్రచార కార్యక్రమంలో భాగంగా అనంతగిరి మండలం కొత్తగూడెం గ్రామంలో టిపిసిసిసి ఉపాధ్యక్షురాలు, కోదాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి పాల్గొన్నారు. కొత్తగూడెం గ్రామంలోని ప్రజలతో సోనియాగాంధీ ఇచ్చిన హామీలు గుర్చి చేసిన అభివృద్ధి పనులు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో నియోజక వర్గ నాయకులు చింతలపాటి శ్రీను, మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, గునుకుల గోపాల్ రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, దేగ కొండయ్య, ఎస్టి సెల్ అధ్యక్షుడు భూక్యా రవి నాయక్, ధరవత్ బాబు, వీరన్న, కొత్త గురువయ్య, గ్రామ శాఖ భూక్యా బాబురావు, భూక్యా కైలాష్, తేజావత్ వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, రమేష్, భీమా, భూక్యా రామారావు, రామ, అద్వానీ, పెరం మల్లేశ్వర రావు, కలకుంట ఆంజనేయులు, చేకూరి అశోక్ కుమార్, యడపల్లి పుల్లయ్య, బానోత్ శ్రీను, డి. కుమార్, నాగరాజు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


# బహుజన సమాజ్ పార్టీతో ప్రజలకు భరోసా - రాపోలు నవీన్



గరిడేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త
బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి రావడం ద్వారానే ప్రజలకు భరోసా కలుగుతుందని బిఎస్పి జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్ అన్నారు. గరిడేపల్లిలో మండల బిఎస్పి అధ్యక్షులు అమరవరపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బహుజన సమాజ్ పార్టీ రా ష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో హుజుర్‌నగర్ నియోజక వర్గంలో జెండా ఎగురవేయటం ఖాయమన్నారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన భరోసా కార్యక్రమాన్ని 3కోట్ల 91లక్షల తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పది ప్రధాన హామీలతో రూపొందించిన మేనిఫెస్టో కాపీని ఆయన విడుదల చేశారు. యువతకు ఉద్యోగాలు, రైతు సంక్షేమం, భూమిహక్కుకు పెద్దపీట, చాకలి ఐలమ్మ మహిళాజ్యోతి పేరుతో మహిళలకు వరాలు, మహిళా కార్మికులకు, రైతులకు ఉచితంగా వాషింగ్ మిషన్లు, స్మార్ట్‌ఫోన్లు అంద చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నేరేడుచర్ల మండల అధ్యక్షులు తక్కెళ్ల నాగార్జున, గరిడేపల్లి గ్రామ అధ్యక్షులు బొజ్జ పవన్, అమరారపు ప్రేమ్‌కుమార్, పిట్ట సతీష్, మచ్చ రవి, పిట్ట రాజు, రాకేష్, గోపి, రేవంత్, వేణు, రాజేష్, కిషోర్, వీరేందర్, గురేష్, వినోద్, విష్ణు తదితరులు పాల్గొన్నారు,

## వేములకు మద్దతు తెలిపిన నాయీ బ్రాహ్మణులు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించబడిన మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం రాబోయే ఎన్నికల్లో గెలిచి నియోజకఅభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ పట్టణ నాయీ బ్రాహ్మణులు ఆయనకు మద్దతును తెలిపారు. బుధవారం పట్టణ నాయీ బ్రాహ్మణులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వేముల వీరేశం మాట్లాడుతూ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు.పార్టీలో చేరిన వారిలో ప్రజ్ఞాపురం పుల్లయ్య, విజయసింహా, సైదులు, అశోక్,నర్సింగ్, ఆంజనేయులు,యాదయ్య, వీరయ్య, నాగయ్య మరియు 30 మంది నాయీ బ్రాహ్మణులు ఉన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో శివసతుల పూజలు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని మాండ్ర గ్రామంలో నెలవైఉన్న శ్రీకనక దుర్గా అమ్మవారి సన్నిధిలో బుధ వారం నార్కట్‌పల్లి, చెర్వుగట్టుల నుండి శివసతులు శ్రీమహాలక్ష్మి అవతారంలో అలంకృతమైన అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి పంచా మృతాభిషేకములు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. కార్య క్రమంలో గురుజ అశోక్ స్వామి, పావని, క్రాంతి, వనం భిక్షం, జెరిపోతుల లింగస్వామి, రాములు, రాజేశ్వరి, సాత్విక, శివసతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంటి గాయాల చికిత్స పై అవగాహన

నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



పళ్ళకి సంబంధించిన గాయాల గురించి, గాయాలు అయిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు వివిధ కరాల పళ్ళకి చికిత్సా విధానాల గురించి రోగులకు అర్థమయ్యేవిధంగా దంత వైద్యులు మరియు విద్యార్థులు దృశ్యరూపకంగా అర్థమయ్యేవిధంగా దృశ్యరూపకంతో అవగాహన కల్పించారు.బుధవారం ప్రపంచ ట్రామాడే సందర్భంగా డిపార్ట్‌మెంట్ఆఫ్ కన్సర్వేటివ్ డెంటిస్ట్రీ మరియు పొరాడాంటిక్స్ విభాగం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పళ్ళ గాయాలు వాటి చికిత్సా విధానాల పట్ల అవగాహన కల్పించారు.కార్యక్రమంలో వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా॥మహేశ్, వైద్యులు జయప్రదరెడ్డి, జయనాగేంద్ర కృష్ణ, రజిని, మౌనిక, సాయికృష్ణ,సాహితి,పిజి, యుజి విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మిఅవతారంలో అమ్మవారు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త
దేవీశన్నవరాత్రి ఉత్సవాల సంబరాలు మండలంలో అంబరాన్నంటాయి. ఉత్సవాలలో భాగంగా బుధవారం నాలుగవ రోజు నవశక్తి అవతారాలలో భాగంగా అమ్మవారు భక్తులకు శ్రీమహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రంలోని వాసవీ భవన్‌లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో కొలువుదీరిన అమ్మవారి సన్నిధిలో అర్చకులు మహిళా భక్తుల చేత సామూహిక కుకుంమార్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కనకదుర్గా కాలనీలో కొలువైఉన్న అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లక్షగాజులతో ప్రత్యేకంగా పూజించారు. కార్యక్రమాలలో ఆయా ఉత్సవ నిర్వహణ కమిటి సభ్యులు, అర్చకులు, పట్టణ ప్రముఖులు, అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమాల అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాద వినియోగం చేశారు.వాసవీ భవన్‌లో నిర్వహించే ఉత్సవాలలో నేడు హోమకార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని అనంతరం దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయనున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు.

మునుగోడు వార్త

## పనులను పారదర్శకంగా చేపట్టాలి

- డిఆర్‌డివో కాలిందిని

మునుగోడు అక్టోబర్ 18 ప్రభాతవార్త




ఉపాధి హామీ పనులను పారదర్శకంగా చేపట్టాలని డిఆర్‌డివో కాలిందిని సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశంలో జరిగిన 13వ విడత సామాజిక తనిఖీలో భాగంగా నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనుల్లో ఎటువంటి తేడాలువచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఆర్‌డివో నవీన్‌కుమార్, వై.ఉపేందర్‌రెడ్డి, స్థానిక ఎంపిడివో ఆర్.భాస్కర్, ఎంపివో కె.సుమలత, ఏపివో శీనయ్య, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, సోషల్ ఆడిట్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపులపై పోలీసుల ఆకస్మిక దాడి, మద్యం సీజ్

నాగార్జునసాగర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:



రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నందికొండ మున్సిపాలిటీ పరిధిలో గల బెల్ట్ షాపులపై బుధవారం స్థానిక పోలీసులు ఎస్సై సంపత్ గౌడ్ ల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించడం జరిగింది. అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న సాలమ్మ, గులాబీ అనే ఇద్దరు పై కేసు నమోదు చేసి మద్యం సీజ్ చేసి విచారణ చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

సూర్యాపేట రూరల్ ప్రభాతవార్త:



సూర్యాపేట మండల పరిధిలోని జాతీయ రహదారి పక్కన ఉన్న జాహ్నవి టౌన్షిప్ దగ్గరలో గుర్తు తెలియని వ్యక్తి ఉరి వేసుకొని చనిపోయినట్లు స్థానికులు తెలియజేయడంతో పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టిన యెడల సూర్యాపేట రూరల్ ఎస్ఐ 8712686030 ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరని వారు తెలిపారు.

# స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**భువనగిరి ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల సందర్భంగా బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జెండగే హనుమంత్ కొండిబా, అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, ఎ.భాస్కరరావులతో కలిసి ఆలేరు ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లకు కావలసిన పనులను పరిశీలించారు. అనంతరం పంచాయతీ రాజ్ అతిథి గృహంలో జరుగుతున్న పనులను పరిశీలించి అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, ఆలేరు తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యం : ఎంపి ఉత్తమ్



**మఠంపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో తెలంగాణ రా ష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ ్యమని నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని పెదవీడు గ్రామ సర ్పంచ్ బిబి కుతుబ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎంపి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆయనతోపాటు పెదవీడు లిఫ్ట్ మాజీ చైర్మన్ సాముల భాస్కర్‌రెడ్డి, లాలితండా సర్పంచ్ బాణోతు బోడి రమేష్‌నాయక్, ఉప సర ్పంచ్ బాలునాయక్, పలువురు వార్డుసభ్యులు, మంచా ్యతండా మాజీ సర్పంచ్ కిషన్‌నాయక్, వర్ధాపురం సీనియర్ నాయకులు వల్లపుదాసు సాయిలుగౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల హామీతో తెలంగాణలో అధికారంలోకి వచ్చి ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, భూక ్య మంజీనాయక్, వంటిపులి శ్రీనివాస్, కిశోర్‌రెడ్డి, సక్రునాయక్, కరీం, అరుణ సైదులు, చిలక గురవయ్య, వల్లపుదాసు మహేష్, సతీష్, ప్రభాకర్, ఎల్లారెడ్డి, హనుమా, ఎం.ఎం.యాదవ్, సోములుగౌడ్ తదితరులున్నారు.

# ఎన్నికల వేళ సమన్వయంతో పని చేయండి

### పోలీసు సిబ్బందికి దిశా నిర్ధేశం చేసిన ఎస్పీ రాహుల్ హెగ్డే



**కోదాడ రూరల్ ప్రభాతవార్త:** ఎన్నికల నిర్వహణలో భాగంగా కోదాడ పట్టణ, కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లను సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే సందర్శించి ఎన్నికల నిర్వహణ, పోలీస్ స్టేషన్‌ల భౌగోళిక విస్తీర్ణం పరిశీలించారు. గత ఎన్నికల అనుభవాలు దృష్టిలో ఉంచుకుని ఇతర శాఖల అధికారులతో సమన్వయంగా పని చేయాలి అన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై నిఘాఉంచాలి అని ఆదేశించారు. అనంతరం 29వ తేదీన కోదాడ పట్టణంలో జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన, బహిరంగ సభ, హెలిప్యాడ్‌కు సంభందంచి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో పోలీసు సిబ్బందితో పాటుగా పారామిలటరీ సిబ్బంది విధుల్లో ఉంటారు, వీరికి సంభందించి బస చేసే వసతి కోదాడ పట్టణంలో ఏర్పాటు చేశారు. వసతుల కల్పనకు ఎస్పీ పరిశీలించి లోపాలు లేకుండా, బయటనుండి వచ్చే సిబ్బందికి ఇబ్బందికి కలగకుండా చూడాలని అధికారులను అదేశించారు. రామాపురం క్రాస్ రోడ్డు వద్ద అంతరాష్ట్ర చెక్ పోస్ట్ తనిఖీ చేసిన ఎస్పీ రాహుల్ హెగ్డే వాహనాల తనిఖీలు పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి తనిఖీలు పక్కాగా చేయాలి అన్నారు. ఎన్నికల నిర్వహణలో ప్రలోభాలను అడ్డుకోవాలని ఆదేశించారు. విలువైన వస్తువులు, నగదు, అభరణాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, నార్కోటిక్ పదార్థాలు, అక్రమ మద్యం లాంటివి సీజ్ చేయాలని ఆదేశించారు. ఆంధ్ర నుండి తెలంగాణ రాష్ట్రానికి ముఖద్వారం కావున ఎన్నికల సంఘం సైతం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. కావున అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిఎస్‌టి అధికారులు, ఐటి అధికారులు నిభందనలు పాటించాలి అన్నారు. ఎస్పీ వెంట డిఎస్‌పి ప్రకాష్, కోదాడ పట్టణ సిఐ రాము, రూరల్ సిఐ రామకృష్ణా రెడ్డి, ఎస్ఐ లు యాదవేందర్, రామాంజనేయులు, సాయి ప్రశాంత్, రాంబాబు, సిబ్బంది ఉన్నారు.

# పలు హోటల్స్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు



**చౌటుప్పల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలంలో జాతీయ రహదారిపై ఉన్న పలు హోటల్స్ పై జిల్లా ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ అధికారి డా॥ఎం.సుమన్ కల్యాణ్, ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతిలు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. హోటల్స్‌లో అపరిశుభ్రత గమనించి శుభ్రంగా ఉంచాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పలు హోటల్స్‌లో శాంపిల్స్‌ను సేకరించి హైద్రాబాద్‌కు పంపించారు. కల్తీలు ఉన్నట్లు తేలితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

# విజిల్ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

### ఓటర్ జాబితా వివరాలపై ఆరా – జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్



**మునుగోడు అక్టోబర్ 18 ప్రభాతవార్త :** సి విజిల్ ద్వారా అందిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అధికారులకు సూచించారు. బుధవారం మునుగోడు తహసిల్దార్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ అకసి ్మకంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ప్రతి బూత్ లెవల్ అధికారి వారి పరిధిలో కనీసం 50మంది యువతను ఎంపిక చేసి సి విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేలా చూడాలని యాప్‌పై అవగాహన కల్పించాలన్నారు. సి విజిల్ యాప్ దా ్వరా చేసిన ఫిర్యాదుకు సంబంధించి ఫిర్యాదుదారు వివరాలు గోప ్యంగా ఉంటాయన్నారు. అధికారులు సి విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎంత మంది ఓటర్లుగా నమోదైంది, ఎంత మంది ఓటర్లు షిఫ్ట్ అయింది, డూప్లికేట్ ఓటర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నివేదిక ప్రకారం పోలింగ్ కేంద్ర పరిధిలో ఎంత మంది కొత్త కోడళ్లు వచ్చింది. వారి ఓటు, వారి తల్లిగారి గ్రామంలో ఉందా లేదా, అత్తవారి గ్రామానికి మారిందా చూడాలన్నారు. ఆబ్‌సెంట్, షిఫ్టెడ్, డూప్లికేట్ ఓటర్ల జాబితా తయారు చేయాలన్నారు. దరఖాస్తులకు ఎపిక్ కార్డులు ఓటర్లకు చేరినట్లు ఆయన అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని, ప్రచార సంబంధిత హోర్డింగ్‌లు, పోస్టర్లు, గోడరాతలు తొలగించాలని ఆయన అన్నారు. ఓటు చేయలేని వారు, నడవలేని స్థితిలో ఉన్నవారు తమ ఇంటి నుంచే వినియోగించుకునేలా కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కలి ్పంచిందని అందుకు ఎన్నికల సిబ ్బందికి 12 డి ఫారం ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో దామోదర్‌రావు, తహసిల్దార్ నరేందర్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సూర్యాపేట జిల్లా
తిరుమలగిరి, తిరుమలగిరి రూరల్,
నాగారం, శాలిగౌరారం
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం వార్త ఆర్‌ఎమ్
ఉమ్మడి నల్గొండ జిల్లా
సెల్ : 8008003364